నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 31-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:122 పేజీలు:6 వెల: రూ.1/-

టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా విరాహత్ అలీ

హైదరాబాద్, డిసెంబర్ 30:తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు కె. విరాహత్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యుల మద్దతుతో ఆయన శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేణు, సహాయ అధికారి మల్లయ్యలకు నామినేషన్ సమర్పించారు. నామినేషన్ల దాఖలుకు డిసెంబర్ 29వ తేదీనే చివరి రోజు కావడం, విరాహత్ అలీ తప్ప మరెవ్వరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో విరాహత్ అలి ఎన్నిక ఏకగ్రీవమయింది. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం అవిశ్రాంతంగా పోరాడతానని తెలిపారు. విరాహత్ అలీ ఇప్పటికే రెండు సార్లు టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాల సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని విరాహత్ అలీ వెల్లడించారు.

2024

తగదీరగ శ్లాఘించెద
నుగమును బెంపొందజేయు నుత్సాహముతో
నగణిత శోభామయముగ
నిగురించెడి రెండువేల ఇరువది నాల్గున్ !!

డా॥ రాధశ్రీ

అయోధ్యలో భవ్య రామాలయ ప్రారంభోత్సవం రోజున అందరు రావద్దు

–ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

అయోధ్య డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): యావత్ ప్రపంచం అయోధ్యలో భవ్య రామాలయ ప్రారంభోత్సవం రోజు కోసం ఎదురుచూస్తోందని, జనవరి 22న జరిగి కార్యక్రమంలో పాల్గొనాలని అందరికీ ఉంటుందని, అయితే అది సాధ్యం కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కొందరినే ఈ ఈవెంట్‌కు ఆహ్వానించినందున ఆరోజు రావాలని అనుకోవద్దని ప్రజలను కోరారు. లాంఛనంగా రామాలయం ప్రారంభమైన అనంతరం 23వ తేదీ తర్వాత ఎవరికి వారు తమ వీలును బట్టి వచ్చి దర్శించుకోవచ్చని సూచించారు. ఆరోజు ఇళ్లల్లో దీపాలు వెలిగించి సెలబ్రేట్ చేసుకోవాలని సూచించారు. అయోధ్యలో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి 15,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభించారు. పలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 22వ తేదీ చారిత్రక క్షణాల కోసం ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని, సహజంగానే అయోధ్య వాసుల్లో మరింత ఎక్కువ ఉత్సాహం తొంగిచూస్తోందని అన్నారు. ఈ పుణ్యభూమిలోని అణువణువునూ తాను ఆరాధిస్తుంటానని, అందరిలాగే తాను కూడా రామమందిరం ప్రారంభమయ్యే ఘడియల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు.

దరఖాస్తులు అమ్మకాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

– ప్రజా పాలన దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు
–అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాల్సిందే
– రైతుభరోసా, పింఛన్లపై అపోహలొద్దు
–పాత లబ్ధిదారులందరికీ యథాతథంగా లబ్ధి
–కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారే దరఖాస్తు చేసుకోవాలి
–అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు.ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచిం చారు. దరఖాస్తు చేసుకోవాల నుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన క్యాంపుల్లో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు.

రాజీనామా వార్తలపై క్లారిటీ ఇచ్చిన గవర్నర్ తమిళిసై

హైదరాబాద్, డిసెంబర్ 30:తన పదవికి రాజీనామా చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై స్పందించారు. గవర్నర్‌గా తాను సంతోషంగానే ఉన్నానని, రాజీనామా చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు అని స్పష్టం చేశారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయవద్దని కోరారు. ఏదైనా నిర్ణయం ఉంటే తానే తెలియజేస్తానని అన్నారు.తూత్తుకుడి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వచ్చిన వార్తలు కేవలం ప్రచారం మాత్రమేనని గవర్నర్ తమిళిసై అన్నారు. ప్రధాని మోదీ, రాముడి దయతో గవర్నర్‌గా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. తాను ఢిల్లీ వెళ్లలేదని.. ఎవరినీ రిక్వెస్ట్ చేయలేదని తెలిపారు. తూత్తుకుడి వరదల వల్ల ప్రభావితం అయ్యినందున అక్కడి వెళ్లి చూసివచ్చా తప్ప.. ఎన్నికల్లో పోటీ చేయట్లేదని స్పష్టం చేశారు. తాను ఇక్కడే ఉంటానని.. ప్రజలతో కలిసి పనిచేయడానికి ఇష్టపడతానని స్పష్టం చేశారు..

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డీఎస్పీ నళిని

–ఇన్నాళ్ల నా మనోవ్యథను ప్రభుత్వం గుర్తించినందుకు సంతోషంగా ఉంది”
–సీఎం రేవంత్‌రెడ్డికి నళిని ప్రత్యేక ధన్యవాదాలు

హైదరాబాద్ డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్యమకారులపై లాఠీ ఝుళిపించలేక తన ఉద్యోగానికి రాజీనామా చేసిన మాజీ డీఎస్పీ అధికారిణి నళిని శనివారం నాడు డా. బీఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన నళినికి తిరిగి ఉద్యోగం ఇవ్వాలని ఇటీవలే జరిగిన పోలీసు శాఖ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి నళిని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంపై నళిని మీడియాతో మాట్లాడుతూ... “సీఎం రేవంత్ రెడ్డిని కలవడం సంతోషంగా ఉంది. ఉద్యోగం ఇప్పుడు నాకు అవసరం లేదు. డబ్బు, భౌతిక ప్రపంచం నుంచి బయటపడ్డాను... ఇప్పుడు నాది ఆధ్యాత్మిక మార్గం. వేద కేంద్రాలకు ప్రభుత్వ సహకారం అడిగాను.. సీఎం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వేదం , యజ్ఞం పుస్తకాలు పూర్తి చేస్తున్నాను. సనాతన ధర్మం ప్రచారానికి పనిచేస్తాను. గతంలో తనతో పాటు ఉన్న ఉద్యోగులు.. డిపార్ట్‌మెంట్‌లో ఎదుర్కొన్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికు రిపోర్ట్ ఇచ్చాను. తనలా ఎవరు బాధ పడవద్దన్నదే నా అభిప్రాయం. నాడు బ్యూరోక్రసీ మీద నమ్మకం పోయింది. అందుకే ఆధ్యాత్మిక బాటలో నడుస్తున్నాను. నాకు జరిగిన అన్ని విషయాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాను. నా మనస్సుకు నచ్చిన సేవ చేస్తున్నాను. ఇన్నాళ్ల నా మనోవ్యథను ప్రభుత్వం గుర్తించినందుకు సంతోషంగా ఉంది” అని నళిని తెలిపారు.

అధికారులు ప్రజలను ఇబ్బంది పెడితే సహించం : మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజలను ఇబ్బంది పెడితే సహించబోమని పేర్కొన్నారు. అధికారులు విధిగా సమగ్ర వివరాలు చదివి వినిపించి, ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని దరఖాస్తులను నింపాలన్నారు.

దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని స్పష్టంచేశారు. ప్రతి పథకం లబ్దిదారునికి చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

అవినీతి అధికారిపై ఫిర్యాదు

భూ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల వద్దకు వెళితే లంచం డిమాండ్ చేశారని ఓ మహిళ మంత్రికి ఫిర్యాదు చేసింది. ఇప్పటికే కొన్ని డబ్బులు కూడా ముట్టజెప్పానని వివరించింది. స్పందించిన మంత్రి లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలని, ఆధారాలు సమర్పిస్తే, విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆదర్శ కిరణం మాసపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) ప్రతి సంవత్సరం వెలువరించే ఆదర్శ కిరణం మాసపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ ప్రభుత్వం బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్రిక ప్రధాన సంపాదకులు దంపతులు వంగాల సుజాత బాలరాజు గౌడ్, గడ్డమీది అనురాధ గౌడ్, బీసీ నాయకురాలు దీపిక, బిక్షపతి యాదవ్, చేనేత వర్గాల నాయకులు చిక్కా దేవదాసు తదితరులు హాజరైనారు

ఆరు గ్యారెంటీల అమలుపై స్పష్టత ఇవ్వాలి : మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, డిసెంబర్ 30: ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ సర్కారు స్పష్టత ఇవ్వాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద శనివారం నియోజకవర్గ పరిధిలోని కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, బీఆర్ఎస్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2 నుంచి నియోజకవర్గ పరిధిలోని బస్తీలు, కాలనీలలో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లలోని బస్తీలు, కాలనీలలో పర్యటించి చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.

అదేవిధంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు. జనవరి 2న బన్సీలాల్‌పేట డివిజన్, 3న రాంగోపాల్‌పేట, 4న సనత్‌నగర్ డివిజన్లలో పర్యటించనున్నట్లు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు రూ.కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్‌తో చేపట్టిన పనుల్లో కొన్ని నిలిచిపోయాయని చెప్పారు. వాటిలో కొన్ని అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, మిగతా పనులను త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బస్తీలు, కాలనీల పర్యటనలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

ఆరు గ్యారెంటీలు ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో స్పష్టం చేయాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుదారుల్లో అర్హులను ఎప్పటి లోగా ఎంపిక చేస్తారనే విషయాన్ని ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అదేవిధంగా నూతనంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా నిర్దిష్టమైన దరఖాస్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాసులు సరిపడా లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తుల కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రపంచంతో పోటీపడేలా యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 30: ప్రపంచంతో పోటీపడేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ నివ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి దేశంలోని ప్రముఖ సంస్థ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో సీఎం శనివారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి రాష్ట్ర పభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. దీనికి అనుగుణంగా సాంకేతిక కోర్సులను పూర్తిచేసిన వెంటనే ఉద్యోగం, ఉపాధి, సొంతంగా పరిశ్రమలను ఏర్పాటుచేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన కోర్సులను ప్రవేశపెటాలని సమావేశంలో పాల్గొన్న టాటా సంస్థ ప్రతినిధులకు, అధికారులకు సీఎం రేవంత్ సూచించారు.

కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని, విద్యను వృథా చేయకుండా ఆధునాతన కోర్సుల్లో శిక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని 50 ప్రభుత్వ ఐటీఐల్లో రూ.1500 నుంచి రూ.2వేల కోట్లతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించడానికి టాటా టెక్నాలజీస్ ముందుకు రావడాన్ని సీఎం స్వాగతించారు. రాష్ట్రంలో 4.0 స్కిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు వాటి నిర్వహణకు కావాల్సిన మెషినరీ, పరికరాలను, సాఫ్ట్‌వేర్‌ను టాటా సంస్థ అందివ్వనున్నది. రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష మంది విద్యార్థులు శిక్షణ పొంది పలు పరిశ్రమలో ఉద్యోగాలు పొందే విధంగా తగు శిక్షణ అందించడానికి టాటా సంస్థ ముందుకు రావడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. టాటా సంస్థతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని.. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంఓయూను కుదుర్చుకునేందుకు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు.యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ తయారీ, అధునాతన సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో తగు నైపుణ్యాన్ని ప్రభుత్వ ఐటీఐల్లో టాటా అందివ్వనున్నది. 4.0 పరిశ్రమ కోర్సుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్‌ను అందించడంతో పాటు ప్రతీ ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా సంస్థ అందిస్తుంది. ఈ ప్రాజెక్టును ఐదేళ్ల పాటు టాటా సంస్థ ఉచితంగా అందిస్తుంది. ఇందులో భాగంగా ఆధునిక సాంకేతిక వర్క్ షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధి ఇప్పటికే ఎంఓయూ విధివిధానాలు ఖరారు చేసేందుకు రాష్ట్ర ఉపాధికల్పన, కార్మికశాఖ టాటా టెక్నాలజీతో సంప్రదింపులు జరుపుతున్నది. దీని ఆధారంగానే రాష్ట్రంలో 50 ప్రభుత్వ ఐటీఐలను గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కార్మిక, ఉపాధికల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, టాటా టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పీవీ కౌల్గుడ్, గ్లోబల్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం– నేటికి అందం

సొంపగు రీతి యహింసను
సంపూర్ణ స్వరాజ్యమునకు జతచేయంగన్
నింపంబడె భారతమున
సంపత్తిగ దేశభక్తి స్వచ్ఛందముగన్

(31-12-1929 గాంధీజీ సంపూర్ణ స్వరాజ్య అహింసాయుత ఉద్యమాన్ని ప్రారంభించిన రోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

కుటుంబాలే విశ్వ సంతోష సమాహారాలు

(01 జనవరి 'గ్లోబల్ ఫ్యామిలీ డే' సందర్భంగా)

ప్రపంచ సమాజంలో కుటుంబం ఒక యూనిట్‌గా గుర్తించబడుతున్నది. కుటుంబం లేని వ్యక్తులు ఉండరు. కుటుంబ వాతావరణమే బాలల ఎదుగుదలకు దోహదపడుతుంది. కుటుంబ సభ్యుల మధ్య 'షేరింగ్ అండ్ కేరింగ్' భావనలు కలిగితేనే అనుబంధాల పువ్వులు వికసిస్తాయి, విచారాలు తొలగి పోయి ఆనంద పరిమళ జల్లులు వెదజల్లబడతాయి. ఉమ్మడి కుటుంబాలు, న్యూక్లియర్ కుటుంబాలు, స్వలింగ భాగస్వామ్య కుటుంబాలు లాంటి పలు రకాల కుటుంబాలు నేటి డిజిటల్ యుగంలో కనిపిస్తున్నాయి. కుటుంబం రక్తసంబంధాల సమ్మేళనం, ప్రేమానుబంధాల కోవెల, పిల్లలకు స్వర్గధామం, స్వేచ్ఛకు తావు, బాధలకు లేపనం, సంతోషాల నెలవు, అనువంశికతకు ఆదరువు, చిరునవ్వుల గుడి, ఆది గురువులు కొలువైన తావు. కుటుంబాలు విచ్ఛిన్నమైన సమాజంలో అశాంతి మంటలు చెలరేగుతాయి. కుటుంబ అభివృద్ధితోనే ప్రపంచాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. విశ్వవ్యాప్తంగా విస్తరించి ఉన్న మానవ సమాజంలో కుటుంబాలే ముఖ్య యూనిట్లుగా పరిగణించ బడుతున్నాయి. కుటుంబాల్లో పరస్పర సహకారం, పంచుకోవడం, సంరక్షణ, ప్రేమ, బేషరతు సహకార ధోరణి, నమ్మకాల నిధి, విధేయత, మానవీయ విలువలు, ఆప్యాయతలు, సానుకూల దృక్పథం, త్యాగాలు, అనుబంధాలతో వర్ధిల్లినంత కాలం సమాజంలో శాంతి సామరస్యాలు విస్తరించడం జరిగి సుఖసంతోషాల కోవెలలుగా నిలబడాయి.

ప్రపంచంలో 2.3 బిలియన్ల కుటుంబాలు:

నేడు ప్రపంచ జనాభా 8 బనియన్లు దాటగా 2.3 బిలియన్ల గృహాలు/కుటుంబాలు ఉన్నాయని తెలుస్తున్నది. అందులో 140 కోట్లు దాటి 2023లో అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను దాటి భారతం తొలి స్థానాన్ని పొందింది. ప్రపంచవ్యాప్తంగా 4200లకు పైగా మతవిశ్వాసాలు, సంస్కృతులు ఉన్నాయి. ఇండియాలోనే 3,000ల కులాలు, 25,000ల ఉపకులాల కుటుంబాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతి పురాతన భాషగా సంస్కృతం గుర్తించబడి, విశ్వవ్యాప్తంగా 7,151 భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నట్లు, అందులో ఆంగ్లం మాట్లాడే జనులు అత్యధికంగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2.3 బిలియన్ల గృహాల్లో నివసిస్తున్న మానవాళి తమ తమ పరిధిలో సుఖ సంతోషాలతో ఉన్నపుడు ప్రపంచమే ఓ కుగ్రామమై, కంచెలు/దూరాలు చెరిగి పోయి సామరస్య సహజీవన భావన పెరుగుతుందని గమనించాలి.

ప్రపంచ శాంతి మంత్రం:

క్రీస్తుశకం 117-138 రోమన్ కాలంలో హాడ్రిన్ ప్రవేశ పెట్టిన 'శాంతి (పీస్)' అనబడే భావనకు 3వ శతాబ్దంలో బహుళ ప్రచారం జరిగింది.

1945లో 2వ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాలతో ప్రపంచ శాంతి స్థాపనకు వేదికగా ప్రపంచ దేశాలు 'ఐక్యరాజ్యసమితి (ఐరాస)'ని ప్రారంభించారు. 1960ల్లో 'జోహన్ గాల్టుంగ్' ప్రవేశపెట్టిన 'పాజిటివ్ పీస్' భావనతో పాటు 1996లోఅమెరికన్ మేధావి 'లిండా గ్రోవర్' రచించిన బాలల పుస్తకం 'వన్ డే ఇన్ పీస్- జనవరి 01న ("ఒక రోజు శాంతియజ్ఞం")' ఆధారంగా ప్రతి ఏట 'గ్లోబల్ ఫ్యామిలీ డే' లేదా 'వరల్డ్ పీస్ డే' పాటిస్తున్నారు. 1997లో ఐరాస 'అంతర్జాతీయ ప్రపంచ బాలల సాంస్కృతిక శాంతి, అహింస దశాబ్దం' పాటించాలనే ఆలోచనలు చేసింది. దీనిలో భాగంగా 1999లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 01 జనవరి 2001ల నుండి ప్రతి ఏట 'గ్లోబల్ ఫ్యామిలీ డే' పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ మానవాళి మధ్య సామరస్యం, శాంతియుత సహజీవనం, ఏకత్వ సాధనకు కుటుంబ సభ్యుల శారీరక మానసిక ఆరోగ్యాలు దోహదపడతాయి.

గ్లోబల్ విలేజ్ భావన:

డిజిటల్ ఉప్పెనలో విశ్వ కుటుంబాలు శాంతి సంక్షేమాలతో వసుధైక కుటుంబం (గ్లోబల్ విలేజ్) సుసాధ్యం అవుతుంది. ప్రపంచవ్యాప్త సమాజంలోని కుటుంబాల ఆలోచనలు కలిసినపుడు కుటుంబాభివృద్ధి మె?దలై సమాజాభివృద్ధి, గ్రామాభివృద్ధి, జిల్లాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి, ప్రపంచాభివృద్ధి సుసాధ్యం అవుతుందని గమనించాలి. వేగవంతమైన ఆధునిక జీవన విధానంలో కుటుంబ సభ్యులు సంతోషంగా కలిసి కొంత సమయం గడపడం కష్టంగా తోస్తున్నది. కనీసం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అయినా కుటుంబాలు కలిసి రోజంతా గడపడం (వన్ డే ఆఫ్ పీస్ అండ్ కేరింగ్), అభివృద్ధి పథకాలు రచించుకోవడం, నూతన తీర్మానాలు చేసుకొని వ్యక్తిగత, కుటుంబ, సమాజాభివృద్ధికి, శాంతి స్థాపనకు కృషి చేయాలి. కొత్త సంవత్సరం, కొత్త ఆశలు, కొత్త తీర్మానాలు, కొత్త లక్ష్యాలు, కొత్త ఆలోచనలు చేస్తూ ప్రతి ఏడాది ప్రగతి పథంలో నడవడానికి స్వచ్ఛందంగా ప్రతినబూనాలి. కుటుంబ సభ్యుల మధ్య జ్ఞాన వినిమయం, ఆలోచనలు పంచుకోవడం, మంచి చెడుల అవగాహన, పరస్పర సహకారం, సమస్యలను కలిసికట్టుగా ఏదుర్కోవడం లాంటివి అలవాటుగా చేసుకోవాలి.

ప్రతి ఒక్కరికీ కుటుంబం, జీవితం ఒక్కటే ఉంటుంది. కుటుంబాన్ని స్వర్గంగా లేదా నరకంగా మార్చుకోవడం మన చేతుల్లోనే ఉందని నమ్మాలి. కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు తాత్కాలికం, పరిష్కార యోగ్యమని నమ్మాలి. ఒకే జీవితం, ఒకే కుటుంబం, ఒకే అమ్మానాన్న ఉన్న సమాజంలో మనందరం భాగస్వామ్యం కలిగి ఉన్నాం. మన కుటుంబాలను ఆనందమయ స్వర్గధామాలుగా మార్చుకుంటూ, ప్రపంచ శాంతి, సమాజాభివృద్ధికి దోహదపడదాం. వసుధైక కుటుంబ భావనను జీర్ణించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

రాబోయే నెలల్లో భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక మెగా ఈవెంట్స్ లైనప్‌ను గోయల్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:కేంద్ర వాణిజ్యం డ పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం డ ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని గ్లోబల్ MICE (సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు)గా ప్రమోట్ చేస్తోందని అన్నారు. , మరియు ఎగ్జిబిషన్‌లు) భారతదేశం యొక్క MSME రంగం, సాంప్రదాయ హస్తకళలు, చేతివృత్తుల సమర్పణలు, నేత కార్మికులు మరియు ఉత్పాదక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి గమ్యం. న్యూఢిల్లీలో నిన్న జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో మంత్రి ప్రసంగిస్తూ, భారతదేశం యొక్క ప్రపంచ పాదముద్రను నొక్కిచెప్పడానికి మరియు ప్రపంచంతో దాని ఆర్థిక నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి ఆటను మార్చే కార్యక్రమాల శ్రేణిని చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు.

గ్లోబల్ ఎకనామిక్ పవర్‌హౌస్‌గా భారతదేశం యొక్క స్థానాన్ని పెంచడానికి రాబోయే నెలల్లో మెగా ఈవెంట్‌ల శ్రేణిని నిర్వహించ బోతున్నట్లు శ్రీ గోయల్ చెప్పారు. 2024 జనవరి 3 నుండి 10వ తేదీ వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో షెడ్యూల్ చేయబడిన 'ఆత్మనిర్భర్ భారత్ ఉత్సవ్'తో మెగా ఈవెంట్‌ల ప్రణాళికాబద్ధమైన శ్రేణి ప్రారంభమవుతుంది. ఈ ఈవెంట్ నిర్మాతలు మరియు వినియోగదారుల మధ్య ప్రత్యక్ష ఇంటర్‌ఫేస్‌ను అందించే కళాకారులు, నేత కార్మికులు, ఖాదీ, గిరిజన హస్తకళలు, MSMEలు మరియు కుటీర పరిశ్రమల ఉత్పత్తులతో సహా సమృద్ధిగా సమర్పణలను ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుంది.దీని తరువాత, 'ఇండస్ ఫుడ్' ఎగ్జిబిషన్ గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్‌లో 2024 జనవరి 8 నుండి 10 వరకు జరుగుతుంది. ఈ ఎగ్జిబిషన్ దాదాపు 120 దేశాల నుండి 1100 మంది ఎగ్జిబిటర్‌లను కలిగి ఉంటుంది మరియు 2500 మంది విదేశీ కొనుగోలుదారులను ఆకర్షిస్తుంది. ఎగ్జిబిషన్ విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మరింత ఉపాధిని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ముందుకు వెళుతున్నప్పుడు, 'భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024' 2024 ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాన వేదికగా జరుగుతుంది. 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ విస్తృతమైన మొబిలిటీ ఎక్స్‌పోజిషన్‌లో ఆటోమొబైల్ మరియు మొబిలిటీ సెక్టార్‌లోని వాటాదారులు తమ బలాలు మరియు ఆవిష్కరణలను ప్రదర్శిస్తారు. ఎక్స్‌పో నెక్స్ట్-జెన్ పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, నిర్మాణ పరికరాలు మరియు వివిధ వినూత్న మొబిలిటీ సొల్యూషన్‌ల వంటి ప్రాంతాలను హైలైట్ చేస్తుంది.

తదనంతరం, 'భారత్ టెక్స్' దాదాపు 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో న్యూఢిల్లీలోని భారత్ మండపం మరియు యశోభూమి రెండింటిలో 2024 ఫిబ్రవరి 26 నుండి 29 వరకు షెడ్యూల్ చేయబడింది. ఈ భారీ ఎగ్జిబిషన్ ప్రపంచంలోని అతిపెద్ద టెక్స్‌టైల్ ఈవెంట్‌లలో ఒకటిగా ఉంటుంది, ఇందులో ఎండ్-టు-ఎండ్ టెక్స్‌టైల్ వాల్యూ చైన్ - ఫారం నుండి ఫ్యాషన్ వరకు ఉంటుంది. 3500+ ఎగ్జిబిటర్లు, 3000+ ఓవర్సీస్ కొనుగోలుదారులు మరియు 40కి పైగా దేశాల నుండి భాగస్వామ్యంతో, భారత్ టెక్స్ భారతదేశం యొక్క వస్త్ర నైపుణ్యం మరియు ఆవిష్కరణలను ప్రపంచ ప్రేక్షకులకు ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

శ్రీ పీయూష్ గోయల్ ఈ ప్రధాన స్థాయి, పరిమాణం మరియు ఆశయాన్ని నొక్కిచెప్పారు, దాని ప్రపంచ నిశ్చితార్థంలో భారతదేశం యొక్క స్మారక విప్లవాన్ని నొక్కి చెప్పారు. భారతదేశం యొక్క గ్లోబల్ టెట్రిచ్ వ్యూహంలో గణనీయమైన మార్పును సూచిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ వ్యాపారం మరియు మార్కెట్ ఎంగేజ్‌మెంట్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు.

పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి..

అమరావతి, డిసెంబర్ 30: బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కోరారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో రెండు, మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతాయని పురందేశ్వరి అన్నారు.

రాష్ట్రంలో అవినీతి పెద్ద ఎత్తున పెచ్చుమీరుతుందన్న ఆమె.. ఏపీ ప్రజలు జగన్ పరిపాలన నుంచి విముక్తిని కోరుకుంటున్నారని తెలిపారు. అభివృద్ధికి పెద్దపీట వేసే పార్టీ బీజేపీ పార్టీ అని పురందేశ్వరి ప్రజల కోసం అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు.

పీజీలో గోల్డ్ మెడల్ సాధించిన జీవిత ఖైదీ

అమరావతి, డిసెంబర్ 30:కడప కేంద్ర కారాగారంలో జీవితఖైదు అనుభవిస్తున్న మహమ్మద్ రఫీ చదువులో సత్తా చాటాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పీజీ కోర్సు చేసి ఫస్ట్ ర్యాంక్ కొట్టాడు. అంతేకాదు యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ కూడా అందుకున్నాడు. ఇది వింటుంటే మీకు స్టూడెంట్ నెం.1 మూవీ గుర్తోస్తుంది కదా. అచ్చం రీల్ కథను రియల్ చేసి చూపించాడు నంద్యాలకు చెందని మహమ్మద్ రఫీ.

కాగా స్టూడెంట్ నెం.1లో హత్య కేసులో జైలుకు వెళ్లిన హీరో.. తన తండ్రి ఆశయాన్ని నెరవర్చాలనుకుంటున్నాడు. తన తండ్రి కొరిక మేరకు జైలులో ఖైదీగా ఉంటూనే లా పట్టా పొందుతాడు. ఇప్పుడు అచ్చం అలానే మహమ్మద్ రఫీ కూడా చేసి చూపించాడు. నంద్యాల జిల్లా సంజామల మండలం పేరు సోముల కు చెందిన మాబుసా, మాబుని దంపతుల రెండో కుమారుడైన మహమ్మద్ రఫీపై ఓ కేసులో నేరరోపణ రుజువైంది. దీంతో కోర్టు అతడికి జీవిత ఖైదు విధించింది. ప్రస్తుతం ఆయన జైలు జీవితం అనుభవిస్తున్నారు. కానీ తనకు ఇష్టమైన చదువును కొనసాగించాలని భావించాడు.

జైలు అధికారుల సహకారంతో తాను అనుకున్నది సాధించాడు. హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి దూరవిద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అత్యధిక మార్కులు సాధించి బంగారు పతకం సాధించారు. ఈ నెల 28న

మెరైన్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్స్ సెక్షనల్ కమిటీ, BIS ETD 54 ఏర్పాటుతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కొత్త ప్రామాణీకరణ ప్రాంతం ప్రారంభం

న్యూఢిల్లీ,డిసెంబర్ 30:బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఐఎస్ఓ), భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న చట్టబద్ధమైన సంస్థ, సముద్ర శక్తి మార్పిడి వ్యవస్థల రంగంలో ప్రామాణీకరణను ప్రోత్సహించే దిశగా గణనీయమైన పురోగతిని సాధించింది. భారత ప్రభుత్వం చేపట్టిన సముద్ర ఇంధన ప్రాజెక్టుల యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను పరిష్కరించడానికి, BIS ETD 54 క్రింద సముద్ర శక్తి మార్పిడి వ్యవస్థల సెక్షనల్ కమిటీ అనే ప్రత్యేక సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ ప్రాజెక్టులలో వినియోగించే ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి ప్రామాణిక ప్రమాణాలకు కట్టుబడి ఉండవలసిన అవసరాన్ని గుర్తిస్తూ, ఈ కమిటీ ఏర్పాటు భారతదేశంలో సముద్ర ఇంధన వ్యవస్థల అభివృద్ధి మరియు నియంత్రణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

కొత్తగా ఏర్పడిన సాంకేతిక కమిటీ ప్రారంభ సమావేశం 21 డిసెంబర్ 2023న చెన్నైలోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో జరిగింది. ఈ సమావేశలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ , మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ మొదలైన ప్రముఖ సంస్థల నుండి ప్రఖ్యాత నిపుణులు పాల్గొన్నారు. .

మెరైన్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్స్ సెక్షనల్ కమిటీ యొక్క ప్రాథమిక లక్ష్యం సముద్ర శక్తి మార్పిడి వ్యవస్థలకు సంబంధించిన వివిధ అంశాలకు సమగ్ర ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను ఏర్పాటు చేయడం. బహుళ డొమైన్‌ల నుండి నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో సహకారం, ఆవిష్కరణ మరియు జ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడం కమిటీ లక్ష్యం.

ఈ కమిటీ ఏర్పాటు సుస్థిరత, సాంకేతిక పురోగతులు మరియు దేశవ్యాప్తంగా సముద్ర ఇంధన ప్రాజెక్టులలో అత్యధిక నాణ్యతా ప్రమాణాలను ప్రోత్సహించడంలో BIS యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

సురేంద్రనగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:సురేంద్రనగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ నూతనంగా నిర్మించిన భవనాన్ని కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీ అమిత్ షా మాట్లాడుతూ సురేంద్రనగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అత్యాధునిక ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నందున ఈరోజు సురేంద్రనగర్ జిల్లాకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకార సంఘాలను ప్రోత్సహించినట్లే రానున్న రోజుల్లో సురేంద్రనగర్ జిల్లాలోని ప్రతి ప్రాంతంలోని సహకార సంఘాల పట్ల ఈ బ్యాంకు అన్ని బాధ్యతలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ భవన నిర్మాణానికి మొత్తం రూ. 10 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో 100 మంది కంటే ఎక్కువ మంది కూర్చునే సామర్థ్యం ఉన్న కాన్ఫరెన్స్ హాల్, వెయ్యికి పైగా లాకర్లు, అధునాతన గోల్డెన్ లాకర్లతో పాటు పూర్తి కంప్యూటరైజ్డ్ కోర్ బ్యాంకింగ్ సదుపాయం ఉందని శ్రీ షా తెలిపారు. అందుబాటులో ఉంటుంది. 1960లో ఈ బ్యాంకు ఏర్పాటుతో వడ్డీ వ్యాపారుల పాలన అంతమైందని, ఆ తర్వాత శ్రీ నరేంద్ర మోదీ నర్మదా నదీజలాల పంపిణీతో రైతుల ఆదాయం పెరిగి రైతులు శాస్త్రీయ వ్యవసాయం వైపు మళ్లారని కేంద్ర హోంమంత్రి, సహకార శాఖ మంత్రి తెలిపారు. గతంలో రైతులు దాదాపు 17-18 శాతం వడ్డీకి రుణాలు పొందేవారని, మోదీ జీ దానిని 7 శాతానికి తగ్గించారని చెప్పారు. శ్రీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కాకముందే గుజరాత్‌లో రూ.3 లక్షల వరకు వడ్డీలేని రుణాలను ప్రారంభించారని తెలిపారు. ఈరోజు ఈ బ్యాంకు వార్షిక లాభం రూ.7 కోట్లకు చేరుకుందని, రూ.15 కోట్ల షేర్ క్యాపిటల్ 34 కోట్లకు చేరిందని, రూ.53 కోట్ల డిపాజిట్లు 400 కోట్లకు చేరాయని, కేసీసీ 226 కోట్ల నుంచి 448 కోట్లకు పెరిగిందని శ్రీ షా తెలిపారు. సురేంద్రనగర్ జిల్లా బ్యాంకు ద్వారా దాదాపు 28 వేల మంది రైతులకు రుణాలు ఇచ్చామని, ఇందులో 19 వేల మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని, 200లకు పైగా సొసైటీల ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు.

రెండు జిల్లాలను పైలట్ ప్రాజెక్టులుగా తీసుకోవాలని నిర్ణయించామని, ప్రతి సహకార సంస్థ తమ బ్యాంకు ఖాతా సహకార బ్యాంకులో మాత్రమే ఉండేలా వ్యవస్థను రూపొందించాలని శ్రీ అమిత్ షా అన్నారు. శ్రీ నరేంద్ర మోదీ చొరవతో కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) సంఖ్యను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. చాలా ఏళ్లుగా పీఏసీఎస్‌లు మూతపడ్డాయని, వాటి సంఖ్య 65000కి తగ్గిపోయిందని, అయితే ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఈ 65000తో పాటు దేశవ్యాప్తంగా మరో 2 లక్షల పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని శ్రీ షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా దాదాపుగా ఖర్చు చేస్తోంది. వాటి కంప్యూటరీకరణకు రూ.2,500 కోట్లు. పీఏసీఎస్‌ల బైలాస్‌ను దేశవ్యాప్తంగా ఏకరీతిగా మార్చేందుకు మోదీజీ కృషి చేశారని శ్రీ షా అన్నారు. ఇప్పటి వరకు 20 వేల కొత్త పీఏసీఎస్‌ల తయారీ పనులు పూర్తయ్యాయని, ఇప్పుడు పీఏసీఎస్‌లను కూడా సీఎస్సీలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పుడు PAC పెట్రోల్ మరియు డీజిల్ పంపులను కూడా నడపడానికి వీలు కల్పిస్తుంది, న్యాయమైన ధర ధాన్యం దుకాణాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి, న్యాయమైన ధర మందుల దుకాణాలు కూడా PAC కి ఇవ్వబడ్డాయి మరియు PAC కు యూరియా డీలర్‌షిప్ కూడా ఇవ్వబడుతుంది.

ప్రధాని మోదీ నేతృత్వంలో త్వరలో కొత్త సహకార విధానం దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుందని కేంద్ర సహకార శాఖ మంత్రి తెలిపారు. ఇది కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ పథకం వంటి అనేక పథకాలను అమలు చేయడానికి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాబోయే 25 సంవత్సరాల పాటు సహకార విజన్‌తో ఈ సహకార విధానం వస్తోంది. రానున్న కాలంలో సహకార రంగంలో గుజరాత్ దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

భయం గుప్పిట్లో భక్తులు.. కలవరపెడుతున్న చిరుతలు

తిరుపతి, డిసెంబర్ 30:తిరుమలలో చిరుతల సంచారం భక్తులను కలవరపెడుతున్నాయి. మెట్లమార్గంలో నడిచే భక్తులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని స్వామివారి దర్శనానికి వెళ్తున్నారు. తరుచూ చిరుతల సంచారం భక్తులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి.

తాజాగా తిరుమల మెట్లమార్గంలో చిరుత సంచారం మరోసారి కలకలం రేపింది.

నడకదారిలో ఉన్న శ్రీ నరసింహ స్వామివారి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో చిరుత, ఎలుగుబంటి కదలికలు రికార్డయ్యాయి. మరోసారి చిరుత, ఎలుగును గుర్తించడంతో భక్తులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. ట్రాప్ కెమెరాల్లో చిరుత, ఎలుగు కదలికలను అధికారులు గుర్తించారు. దీంతో టీటీడీ అప్రమత్తమయింది. తిరుమలకు నడకమార్గంలో వెళ్లే భక్తులకు పలు సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగా వెళ్లాలని సూచించారు.

సమ్మె బాటలో ఏపి పారిశుద్ధ్య కార్మికులు ..నిలిచిన సేవలు

విజయవాడ , డిసెంబర్ 30: ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ లోని పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగారు. మంగళవారం నుంచి రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది ఉద్యోగులు విధులు బహిష్కరించి రోడ్డెక్కారు.

దీంతో పారిశుద్ధ్య సేవలు నిలిచిపోయాయి. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, జీతాన్ని రూ.26 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. మంగళగిరి, తాడేపల్లిలోని నగరపాలక సంస్థ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. మంగళగిరిలో చెత్తను తరలించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను అడ్డుకున్నారు. ట్రాక్టర్ లో తరలిస్తున్న చెత్తను రోడ్డుపై పడేశారు.తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తానంటూ ఎన్నికలకు ముందు జగన్ హామీ ఇవ్వడంతోనే ఆయనకు ఓట్లేసి గెలిపించామని చెప్పారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా సీఎం జగన్ తమకు చేసిందేమీలేదని ఆరోపించారు. పెరుగుతున్న జనాభా, నగరాల విస్తీర్ణంతో తమపై పని ఒత్తిడి పెరుగుతోందని పారిశుద్ధ్య కార్మికులు మీడియా ముందు వాపోయారు. పెరిగిన పని ఒత్తిడికి తగ్గట్లుగా తమకు చెల్లించే వేతనాన్ని పెంచకఎ ోవడం దారుణమని మండిపడుతు న్నారు. కాగా ఈ సమ్మెకు వామపక్షాల తో పాటు టిడిపి మద్దతు ప్రకటించింది.

డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో 2 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, బిఎస్ఎల్-3 లాబొరేటరీకి పునాది రాయి వేశారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఈరోజు 2 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు మరియు ఖాఒ-3 లేబొరేటరీకి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 7 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ఆయన ప్రారంభించారు. శ్రీమతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజినీ కూడా పాల్గొన్నారు.

ఈ కొత్త సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ యొక్క ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాయి మరియు ఏదైనా ఆరోగ్య అత్యవసర సవాళ్లను ఎదుర్కోవడంలో సహాయపడతాయి.

ఈ సందర్భంగా డాక్టర్ మాండవ్య హర్షం వ్యక్తం చేస్తూ, బీఎస్ఎల్ ల్యాబొరేటరీ, ఏడు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలు, రెండు క్రిటికల్ కేర్ బ్లాక్‌లు ఒక్కసారి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.

లబ్ధిదారులను అభినందిస్తూ, "ఆరోగ్యకరమైన దేశం మాత్రమే అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నందున ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు మరియు సేవలను అందించడం మా ప్రభుత్వ బాధ్యత మరియు నిబద్ధత" అని అన్నారు.

ఈ కొత్త సౌకర్యాలు వైద్య సేవలను సులభంగా పొందడంలో సహాయపడతాయని కేంద్ర ఆరోగ్య మంత్రి తెలిపారు.

దేశంలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు విస్తరించడం మాత్రమే కాకుండా వైద్య నిపుణుల అవసరాలను తీర్చడానికి మరిన్ని వైద్య మరియు నర్సింగ్ కళాశాలలను సృష్టించడ

2023 బ్యాచ్ ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ ఆఫీసర్లకు రక్షా మంత్రి: అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా & ప్రతి సవాళ్లను ఆవిష్కరణ అభివృద్ధికి నిబద్ధతతో ఎదుర్కోండి

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (ఎఆఇ) 2023 బ్యాచ్‌కు చెందిన పది మంది ఆఫీసర్ ట్రైనీలు డిసెంబర్ 29, 2023న న్యూ ఢిల్లీలో రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్‌ను కలుసుకున్నారు. అధికారులతో ఇంటరాక్ట్ చేస్తూ, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ కొత్త ఫార్మింగ్‌లో యువ సివిల్ సర్వెంట్ల కీలక పాత్రను నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశం. భవిష్యత్ భూ నిర్వాహకులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని మరియు ఆధునిక యుగం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా మారాలని ఆయన ఉద్బోధించారు.

రక్షా మంత్రి అన్ని రంగాలలో నిష్కళంకమైన సమగ్రత అధికారులకు అత్యంత ముఖ్యమైన అవసరం అని నొక్కిచెప్పారు, ప్రజలకు సేవలను క్రమబద్ధీకరించడంపై దాని సానుకూల ప్రభావాన్ని హైలైట్ చేసింది. ఏ సివిల్ సర్వెంట్ కెరీర్‌పై ఎలాంటి మచ్చ రాకూడదని ఆయన అన్నారు.

జీవితకాల అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్, ఆఫీసర్ ట్రైనీలు తమ జ్ఞానం మరియు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ప్రతి సవాలును ఆవిష్కరణ, సమగ్రత మరియు జాతి అభివృద్ధికి తిరుగులేని నిబద్ధతతో సంప్రదించాలని ఆయన వారిని ప్రోత్సహించారు. పబ్లిక్ సర్వెంట్ల విజయంలో 'టీమ్‌వర్క్' యొక్క ధర్మాన్ని కూడా ఆయన ఆమోదించారు. వర్ధమాన అధికారులు తమ బృందంలో ఆత్మవిశ్వాసం, ప్రేరణ మరియు శక్తిని నింపి ఆదర్శంగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

రక్షా మంత్రి అధికారులను వినయంగా మరియు ప్రజల పట్ల గౌరవంగా ఉండాలని కోరారు మరియు 'ప్రజాసంబంధం' ఒక ముఖ్యమైన ధర్మమని అన్నారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో అహంకారాన్ని దూరం చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన అధికారులకు వారి భవిష్యత్ జీవన నడకలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

కాశీ తమిళ సంగమంను సందర్శించిన డాక్టర్ సుభాస్ సర్కార్

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:కాశీ తమిళ సంగమం రెండో దశను ఈరోజు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాస్ సర్కార్ సందర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరైన ఆయన సందర్శకులు, ప్రతినిధులతో ముచ్చటించారు. వారణాసి నమో ఘాట్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ ఔం ఔంఅ చైర్మన్, ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్కార్ మాట్లాడుతూ, కాశీ మరియు తమిళనాడు వారసత్వం, కళ, నృత్యం, సంగీతం, సాహిత్యం మరియు హస్తకళల సంగమ ప్రదేశంలో ఉండడం విశేషం. కాశీ తమిళ సంగమం ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని పెంపొందిస్తుందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎలా చెప్పారో ఆయన హైలైట్ చేశారు. కాశీ మరియు తమిళనాడు మధ్య ఉన్న సంబంధాలను అన్వేషించడం మరియు తిరిగి కనుగొనడం వలన మేధోపరమైన మరియు ఆచరణాత్మక రంగాలలో ముఖ్యమైన జ్ఞానాల సృష్టికి దారితీస్తుందని డాక్టర్ సర్కార్ చెప్పారు.

గత సంవత్సరం, కాశీ తమిళ సంగమం యొక్క మొదటి దశ 16 నవంబర్ నుండి 16 డిసెంబర్ 2022 వరకు నిర్వహించబడింది. ఈ సంవత్సరం, ఈ కార్యక్రమం డిసెంబర్ 17-30, 2023 మధ్య జరుగుతుంది. 1400 కంటే ఎక్కువ (సగటున 200 మంది వ్యక్తుల 7 సమూహాలు) ప్రజలు వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తూ తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుండి ప్రయాణించారు. వారు కాశీలో ఉన్న సమయంలో, వారి పర్యటన ప్రణాళిక ప్రకారం, వారు ప్రయాగ్‌రాజ్ మరియు అయోధ్యలను కూడా సందర్శించారు.

విద్యార్థులు (గంగా), ఉపాధ్యాయులు (యమునా), నిపుణులు (గోదావరి), ఆధ్యాత్మిక (సరస్వతి), రైతులు మరియు కళాకారులు (నర్మద), రచయితలు (సింధు) మరియు వ్యాపారులు మరియు వ్యాపారులు (కావేరి) 7 సమూహాలకు భారతదేశంలోని ఏడు పవిత్ర నదుల పేర్లు పెట్టారు. .

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక, పర్యాటకం, రైల్వేలు, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ (ODOP), MSME, ఇన్ఫర్మేషన్ ఉ బ్రాడ్‌కాస్టింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ఉ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, IRCTC మరియు సంబంధిత మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో ఈ ఈవెంట్‌కు నోడల్ ఏజెన్సీ. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ శాఖలు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించారా.. మంత్రుల ఇండ్ల ముట్టడి

అమరావతి, డిసెంబర్ 30:తమ సమస్యలను పరిష్కరించాంటూ అంగన్‌వాడీలు మంత్రుల ఇండ్లను ముట్టించారు. 19రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదంటూ మంత్రుల ఇండ్ల ముట్టడికి యత్నించారు. దీంతో అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకొని ఠాణాకు తరలించారు.

గుంటూరులోని శ్యామలనగర్‌లో మంత్రి విడదల రజిని ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. దాదాపు నాలుగు నియోజకవర్గాల నుంచి అంగన్వాడీలు తరలివచ్చారు. ప్రభుత్వం స్పందించే వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమకు కనీస వేతనాలు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అంగన్వాడీల సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి రజని తెలిపారు. అంగన్వాడీలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు.

ప్రకాశం జిల్లా మార్కాపురంలో మంత్రి సురేష్ ఇంటిని సైతం అంగన్వాడీలు ముట్టడించారు. మంత్రి సురేష్ ఇంటి ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్వాడీల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. అలాగే ఒంగోలులోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయాన్ని దిగ్బంధించారు.

మంత్రి ఉష శ్రీచరణ్ ఇంటి ముట్టడికి కూడా అంగన్వాడీలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వెళుతున్న అంగన్వాడీలను నాలుగో పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. శివారు ప్రాంతంలో వాహనాలను నిలిపి అంగన్వాడీలను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. దీంతో అంగన్వాడీలు స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి ఇంటి ముట్టడికి బయల్దేరిన అంగన్వాడీలను వెస్ట్ చర్చి కూడలి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే బైఠాయించి నినాదాలు చేశారు. ఈ క్రమంలో రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు. విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటి ముట్టడికి అంగన్వాడీలు యత్నించారు.

బెంగళూరులోని HAL యొక్క ఏరో ఇంజిన్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ సెంటర్‌లో కొత్త డిజైన్ & టెస్ట్ సదుపాయాన్ని ప్రారంభించిన రక్షణ కార్యదర్శి

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే డిసెంబర్ 29, 2023న కర్ణాటకలోని బెంగుళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)కి చెందిన ఏరో ఇంజిన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (AERDC)లో కొత్త డిజైన్ మరియు టెస్ట్ సదుపాయాన్ని ప్రారంభించారు. AERDC ప్రస్తుతం దీని రూపకల్పన మరియు అభివృద్ధిలో నిమగ్నమై ఉంది. రెండు వ్యూహాత్మక ఇంజన్‌లతో సహా అనేక కొత్త ఇంజన్‌లు - హిందుస్తాన్ టర్బో ఫ్యాన్ ఇంజిన్ (HTFE) 25 కెఎన్ థ్రస్ట్‌ను శక్తివంతం చేసే ట్రైనర్‌లు, UAVలు, ట్విన్ ఇంజన్ చిన్న యుద్ధ విమానాలు లేదా ప్రాంతీయ జెట్‌లు మరియు హిందూస్తాన్ టర్బో షాఫ్ట్ ఇంజిన్ (HTSE) 1200 కెఎన్ లైట్ మరియు మీడియం థ్రస్ట్ బరువు హెలికాప్టర్లు (సింగిల్/ట్విన్ ఇంజన్ కాన్ఫిగరేషన్‌లో 3.5 నుండి 6.5 టన్నులు).

కొత్త అత్యాధునిక సదుపాయం, 10,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది, ప్రత్యేక యంత్రాలు, గణన సాధనాలపై అధునాతన సెటప్‌లు, అంతర్గత తయారీ సౌకర్యం మరియు HTFE-25ని పరీక్షించడానికి రెండు టెస్ట్ బెడ్‌లు మరియు HTSEని పరీక్షించడానికి ఒక్కో టెస్ట్‌బెడ్ ఉన్నాయి. -1200 మరియు IMRH కోసం రాబోయే JV ఇంజన్‌ను సఫ్రాన్, ఫ్రాన్స్ మరియు HAL కలిసి అభివృద్ధి చేస్తాయి. అదనంగా, కొత్తగా అభివృద్ధి చేయబడిన సౌకర్యం జాగ్వార్ యొక్క ఎయిర్ ప్రొడ్యూసర్, గ్యాస్ టర్బైన్ స్టార్టర్ యూనిట్ (GTSU) - 110 ఓ2 మరియు 127ఇ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్, ఇండియన్ మల్టీ-రోల్ హెలికాప్టర్ మరియు అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ యొక్క యాక్సిలరీ పవర్ యూనిట్లను పరీక్షించడానికి సెటప్‌లను కలిగి ఉంది. An-32 విమానాల కోసం గ్యాస్ టర్బైన్ ఎలక్ట్రికల్ జనరేటర్ (GTEG)-60. కొత్త సదుపాయంలో ఇంజిన్ భాగాలు మరియు లైన్ రీప్లేస్‌మెంట్ యూనిట్లు (LRUలు) కోసం వివిధ క్లిష్టమైన పరీక్షలను నిర్వహించడానికి సెటప్‌లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

హెచ్ఏఎల్ చేస్తున్న పనిని ప్రశంసించిన డిఫెన్స్ సెక్రటరీ, డిఫెన్స్ పిఎస్‌యు దేశాన్ని స్వయం సమృద్ధిగా అందించే సామర్థ్యాన్ని ప్రభుత్వం విశ్వసిస్తోందని పేర్కొన్నారు. "తయారీ రంగం దేశం యొక్క భవిష్యత్తు మరియు రాబోయే దశాబ్దాలలో, HAL అన్ని రకాల విమానాల కోసం మాస్టరింగ్ టెక్నాలజీలపై దృష్టి పెట్టాలి. యుద్ధం యొక్క మొత్తం నమూనా మారుతున్నందున ముందుగానే ఆలోచించండి, "అని అతను చెప్పాడు.

భవిష్యత్ యుద్ధంలో మానవరహిత విమానాల పాత్రను హైలైట్ చేస్తూ, కొత్త ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడానికి ఇతర ప్రైవేట్ కంపెనీలతో సహకరించాలని రక్షణ కార్యదర్శి ఊంఒని ప్రోత్సహించారు. వివిధ ఇంజన్లు మరియు టెస్ట్ బెడ్‌ల తయారీ శ్రేణిని ఆయన పరిశీలించారు మరియు ఊంఒ యొక్క ఏరోస్పేస్ విభాగాన్ని కూడా సందర్శించారు.

HAL యొక్క ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (అడ్డిల్. ఛార్జ్) శ్రీ సిబి అనంతకృష్ణన్ ఇలా అన్నారు: "ఈ సదుపాయం అభివృద్ధి HAL యొక్క వృద్ధి పథంలో కీలక మైలురాయిని సూచిస్తుంది. ఇది ఏరో-ఇంజిన్ రూపకల్పన మరియు అభివృద్ధిలో 'ఆత్మనిర్భర్త'ను సాధించడంలో మా నిబద్ధతకు నిదర్శనం.

1960వ దశకంలో స్థాపించబడిన ఈ కేంద్రం, పాశ్చాత్య మరియు రష్యన్ మూలాల ఇంజిన్‌ల కోసం టెస్ట్ బెడ్‌లను అభివృద్ధి చేసిన ఏకైక డిజైన్ హౌస్‌గా ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది. కేంద్రం విజయవంతంగా అభివృద్ధి చేసి, ధృవీకరించిన ఖుంఇ-7 ఇంజన్, భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ టర్బోజెట్ ఇంజన్, లక్ష్య (మానవరహిత విమానం), గ్యాస్ టర్బైన్ ఎలక్ట్రికల్ జనరేటర్ ూాాన-60ని యాన్-32 ఎయిర్‌క్రాఫ్ట్ స్టార్ట్ చేయడం కోసం, ఎయిర్ స్టార్టర్ యూ 37 & ఎయిర్ ప్రొడ్యూసర్‌ని ప్రారంభించడానికి -జాగ్వార్ ఎయిర్‌క్రాఫ్ట్‌పై Ad 804/811 మరియు జాగ్వార్ ఎయిర్‌క్రాఫ్ట్ యొక్క Ad804/811 ఇంజన్‌కు మద్దతుగా ALHకి శక్తినిచ్చే శక్తి ఇంజిన్.

నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ 'వన్ నేషన్-వన్ పాస్' ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:కేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మరియు కార్మిక మరియు ఉపాధి మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈ రోజు దేశవ్యాప్తంగా కలప, వెదురు మరియు ఇతర అటవీ ఉత్పత్తులను అతుకులు లేకుండా రవాణా చేయడానికి నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ (NTPS) పాస్-ఇండియాను ప్రారంభించారు. ప్రస్తుతం, రాష్ట్ర నిర్దిష్ట రవాణా నియమాల ఆధారంగా కలప మరియు అటవీ ఉత్పత్తుల రవాణా కోసం రవాణా అనుమతులు జారీ చేయబడ్డాయి. NTPS "వన్ నేషన్-వన్ పాస్" విధానంగా ఊహించబడింది, ఇది దేశవ్యాప్తంగా అతుకులు లేని రవాణాను అనుమతిస్తుంది.

ఈ చొరవ దేశవ్యాప్తంగా చెట్ల పెంపకందారులకు మరియు వ్యవసాయంలో నిమగ్నమైన రైతులకు ఏకీకృత ఆన్‌లైన్ మోడ్‌ను అందించడం ద్వారా కలప రవాణా అనుమతుల జారీని క్రమబద్ధీకరిస్తుంది, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి దోహదం చేస్తుంది.అవగాహన కల్పించడానికి మరియు NTPS ఉపయోగించడంలో సౌలభ్యం మరియు అన్వయతను ప్రదర్శించడానికి, అటవీ ఉత్పత్తులను రవాణా చేసే ప్రత్యేక పాన్ ఇండియన్ వాహనాలను పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈరోజు ఫ్లాగ్-ఆఫ్ చేశారు. గుజరాత్ మరియు జమ్మూ ఉ కాశ్మీర్ నుండి కలప మరియు ఇతర అటవీ ఉత్పత్తులను తీసుకువెళుతున్న రెండు వాహనాలు పశ్చిమ బెంగాల్ మరియు తమిళనాడుకు వెళ్లేవి. NTPS కింద రూపొందించబడిన క్యూఆర్ కోడెడ్ ట్రాన్సిట్ పర్మిట్‌లు వివిధ రాష్ట్రాలలోని చెక్ గేట్‌లను అనుమతుల యొక్క చెల్లుబాటును ధృవీకరించడానికి మరియు అతుకులు లేని రవాణాను అనుమతిస్తాయి.

ఎన్‌టిపిఎస్‌ని దేశవ్యాప్తంగా అమలు చేయడంతో ఇది ఒక చారిత్రాత్మక విజయమని ఫ్లాగ్‌ఆఫ్ కార్యక్రమం సందర్భంగా శ్రీ భూపేందర్ యాదవ్ అన్నారు. భారతదేశ అభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి హామీ అయిన పారదర్శకత వైపు ప్రయాణం బలోపేతం చేయడానికి NTPS సహాయపడుతుందని ఆయన అన్నారు. దేశం అంతటా కలప మరియు వివిధ అటవీ ఉత్పత్తులను అతుకులు లేకుండా రవాణా చేయడానికి ఈ చొరవ సిద్ధంగా ఉందని శ్రీ యాదవ్ చెప్పారు.

ఆగ్రోఫారెస్ట్రీ మరియు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం కంటే దాని ప్రభావం విస్తరించిందని అతను చెప్పాడు; ఇది మొత్తం విలువ గొలుసును ప్రోత్సహిస్తుంది.

అదనంగా, ఇండియన్ ఫారెస్ట్ మరియు వుడ్ సర్టిఫికేషన్ స్కీమ్ మరియు ట్రీస్ ఔట్‌సైడ్ ఫారెస్ట్ ఇనిషియేటివ్ వంటి అనేక ఇతర ఇటీవలి కార్యక్రమాలను కేంద్ర మంత్రి హైలైట్ చేశారు.

ఈ ప్రయత్నాలు సమిష్టిగా దేశంలో అగ్రోఫారెస్ట్రీ పద్ధతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే, NTPS అనేది అగ్రోఫారెస్ట్రీ మరియు అడవి వెలుపల ఉన్న చెట్లకు గేమ్-చేంజర్ అని ఉద్ఘాటించారు. కలప మరియు ఇతర అటవీ ఉత్పత్తుల రవాణాను క్రమబద్ధీకరించడానికి ప్రారంభించబడింది, ఇది ఈ రంగంలో వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. కార్యదర్శి, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, శ్రీమతి. లీనా నాదన్ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ మరియు ప్రత్యేక కార్యదర్శి శ్రీ. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో చంద్రప్రకాష్ గోయల్ పాల్గొన్నారు.

సమష్టి కృషితో కడపలో తగ్గిన క్రైమ్ రేట్.. కడప జిల్లా ఎస్పీ

అమరావతి, డిసెంబర్ 30: వైఎస్ఆర్ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైందని జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. జిల్లా క్రైమ్ రివ్యూ పై ఎస్పీ మాట్లాడుతూ? పోలీసింగ్ లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024 లో మరింత మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తామన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2023లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించిందన్నారు. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతమయ్యారు.

విజిబుల్ పోలీసింగ్, అసాంఘీక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పీడీ యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం, గంజాయి పైన కట్టడి వాళ్ళ నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్.పి తెలియచేశారు. శరీర ఘాత నేరాల్లో (బాడిలి అఫెన్సెస్) లో గణనీయమైన తగ్గుదల నమోదైందన్నారు. గత ఏడాది 951 కేసులు నమోదు కాగా 2023లో 681 కేసులు నమోదై 29శాతం తగ్గుదల నమోదైందన్నారు.

ప్రాపర్టీ నేరాల కేసుల్లో 26 శాతం తగ్గుదల:..

2022 సంవత్సరంలో మొత్తం 407 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 303 కేసులు నమోదై 26శాతం తగ్గుదల నమోదైందన్నారు. ఇందులో రాత్రి దొంగతనాలకు సంబంధించి గత ఏడాది 124 నమోదు కాగా, 2023లో 78 కేసులు నమోదై 37శాతం తగ్గుదల నమోదైందన్నారు. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2022లో 252 కేసులు, 2023లో 195 కు అనగా 23 శాతం తగ్గాయన్నారు. జిల్లాలో అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి దాడులు నిర్వహించి 943 కేసులు నమోదు చేసి 4,453 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి నుండి రూ. 1,70,80,792 స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి 13 కేసులు నమోదు చేసి 72 మందిని అరెస్టు చేశారు. 4,260 కిలోల బరువున్న 194 దుంగలను, 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయాలపై ముమ్మర దాడులు:..

గంజాయి విక్రయాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి 26 కేసులు నమోదు చేసి 172 మందిని అరెస్టు చేశారు. 310 కిలోల గంజాయి, 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో పదే పదే నేరాలకు పాల్పడుతున్న 8 మందిపై పి.డి చట్టం ప్రయోగించారు. అదేవిధంగా జిల్లాలో ఈ ఏడాది 545 కేసులు నమోదు చేసి 679 మందిని అరెస్టు చేశారన్నారు. 3,413 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్.సి ఎన్.టి (అత్యాచార నిరోధక చట్టం) కేసులు గత ఏడాదితో పోల్చితే 22శాతం తగ్గాయి. 2022 సంవత్సరంలో 147 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 115 కేసులు నమోదయ్యాయి.

జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడం, డ్రంకెన్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం వాళ్ళ రోడ్డు ప్రమాదాల్లో గత ఏడాదితో పోల్చితే 30శాతం తగ్గుదల నమోదైంది. గత ఏడాది మొత్తం 801 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది భారీగా తగ్గి 625 కేసులు నమోదయ్యాయి. ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల్లో 2022 లో 369, 2023 లో 323 అనగా 12 శాతం, సాధారణ ప్రమాదాల్లో 2022 లో 432, 2023 లో 302 నమోదై 30 శాతం తగ్గుదల నమోదైంది. రోడ్డు ప్రమాదాల్లో 2022లో 403 మంది మరణించగా, ఈ ఏడాది 367 మంది మరణించారు. 9 శాతం తగ్గుదల నమోదైందన్నారు. 2022లో 837 మంది గాయపడగా, ఈ ఏడాది 722 మంది గాయపడ్డారు. 14శాతం తగ్గుదల నమోదైంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎం.వి చట్టం ప్రకారం 1,64,803 కేసులు నమోదు చేసి, రూ. 4,06,54,135 జరిమానా విధించడం జరిగింది. డ్రంకెన్ డ్రైవ్ లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 1540 కేసులు నమోదు చేసి 1,540 మందిని అరెస్ట్ చేసారు. డేంజరస్ డ్రైవింగ్ చేస్తున్న 545 మందిపై 545 కేసులు నమోదు చేయడం జరిగింది. 2022 లో 25 కిడ్నాప్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 16 కేసులు నమోదై 36 శాతం తగ్గుదల నమోదైంది.

మహిళలపై నేరాలకు సంబంధించి 2022 లో 732 నమోదు కాగా, 2023లో 689 కేసులు నమోదై 6 శాతం తగ్గుదల నమోదైంది. ఇందులో వరకట్న హత్యలు గత ఏడాది 4 కేసులు, నమోదు కాగా ఈ ఏడాది ఒక్క కేసు మాత్రమే నమోదై 75 శాతం తగ్గుదల నమోదైందన్నారు. వరకట్న వేధింపుల మరణాలు గత ఏడాది 7కేసులు, ఈ ఏడాది 4 కేసులు నమోదై 42 శాతం తగ్గాయన్నారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులకు సంబంధించి గత ఏడాది 15 ఈ ఏడాది 12 నమోదయ్యాయన్నారు. 20 శాతం తగ్గాయన్నారు. మహిళల కిడ్నాప్ కు సంబంధించి 2022 లో 16, 2023 లో 9 నమోదయ్యాయన్నారు. 43 శాతం తగ్గాయన్నారు. మహిళలపై దౌర్జన్యం కేసుల్లో 2022 లో 251 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 175 కేసులు నమోదయ్యాయన్నారు. 29 శాతం తగ్గుదల నమోదైందన్నారు. అత్యాచార యత్నం కేసులు 2022లో 8, 2023లో 8 నమోదయ్యాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి గత ఏడాది 83 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 71కేసులు నమోదై 14శాతం తగ్గుదల నమోదైందన్నారు.

హత్య కేసులు :?

2022 లో 51 హత్య కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 49 నమోదయ్యాయి. 4 శాతం తగ్గుదల నమోదయింది. హత్యాయత్నం కేసుల్లో 2022 లో 102, ఈ ఏడాది 82 నమోదై 20 శాతం తగ్గాయి. 2022 లో 50 అత్యాచార కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 39 నమోదై 22 శాతం తగ్గాయి. సింపుల్ హర్ట్స్ (గాయం కలుగచేయడం) కేసుల్లో 2022 లో 700 నమోదు కాగా, ఈ ఏడాది 465 నమోదై 33 శాతం తగ్గుదల నమోదైందన్నారు.

చీటింగ్ కేసులు 2022 లో 218 నమోదు కాగా, ఈ ఏడాది 317 నమోదయ్యాయి. 2022 లో 582 మిస్సింగ్ కేసులు నమోదు కాగా, 526 మందిని ఆచూకీ కనుగొని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారన్నారు. ఈ ఏడాది 562 కేసులు నమోదు కాగా, 512మంది ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. కోర్టు మానిటరింగ్ సెల్ ఏర్పాటుతో ఫాస్ట్ ట్రాక్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కేసుల విచారణ త్వరితగతిన జరిగి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేస్తున్నారన్నారు. మొత్తం 550 కేసులను ఫాస్ట్ ట్రాక్ కేసులుగా గుర్తించగా, అందులో 68 కేసుల్లో నేరస్థులకు సంబంధిత కోర్టులు శిక్ష విధించాయన్నారు. కేసుల్లో నేరారోపణలు రుజువు చేసి 57 శాతం కన్విక్షన్ రేట్ సాధించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన తీవ్రమైన 11 కేసుల్లో ముద్దాయిలకు కోర్టులో సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా పోలీస్ అధికారులు సమష్టిగా కృషి చేశారన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి.. సీఈవో

అమరావతి, డిసెంబర్ 30:ఎన్నికలు, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సీఈవో ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్ డిల్లీరావు, వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు.

ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా గోదాము భద్రతకు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను కొనసాగించేలా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాము ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. గోదాము భద్రత పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

అదే విధంగా ఈసీఐ, సీఈవో సూచనలకు అనుగుణ ంగా ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లోనూ ఈవీఎం, వీవీప్యాట్ గోదాము తనిఖీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు.

సందర్శనలో డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, కలెక్టరే

కఠిన చర్యలతో నేరాల నియంత్రణ.. పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా

అమరావతి, డిసెంబర్ 30:ఎన్టీఆర్ జిల్లా పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకోవడంతోనే 2023 లో నేరాల నియంత్రణ జరిగిందని పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా తెలిపారు. విజయవాడలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం 2023 వార్షిక క్రైమ్ నివేదికను విలేకరులకు వివరించారు.

ఈ సందర్భంగా క్రాంతి రానా టాటా మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చుతే నేరాల శాతం తగ్గిందన్నారు. హత్యలు కూడా 29 శాతం తగ్గాయన్నారు. అటెంప్ట్ మర్డర్ లు కూడా తగ్గాయన్నారు.కిడ్నాప్ లు కూడా తగ్గాయని చెప్పారు. నగరంలో ప్రెండ్లి పోలిసింగ్ నిర్వహించడం వలన కూడా నేరాల తగ్గుదల పట్టాయన్నారు. రౌడీ షీటర్ మర్డర్ కావడం కాని, రౌడీ షీటర్లు మర్డర్ లు చేయలేదన్నారు.

అ సాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపడంతో పాటు నగర బహిష్కరణ చేసాం అని చెప్పారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచడం వలన నేరాలు ముఖం పట్టాయి అన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుదల పట్టాయన్నారు. మహిళలపై నేరాలు కూడా తగ్గాయన్నారు. ఫోక్సో కేసులు 3శాతం తగ్గాయన్నారు.

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా విజయవాడ నగరంలో ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా ప్రకటించారు. సెక్షన్ 30, 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. కరోనా నేపథ్యంలో ప్రజలు జాగరత్తగా ఉండాలనీ సూచించారు. బందరు రోడ్డు, బి ఆర్ టి ఎస్ రోడ్డు, ఫ్లై ఓవర్ లు మూసివేస్తాం అన్నారు. 31ఫస్ట్ వేడుకలు నిర్వహించే వారు పోలీస్ అనుమతి తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులో నమోదు చేస్తామన్నారు.

4 వేల సీసీ కెమెరాల ద్వారా అనుక్షణం పరిశీలన జరుపుతామన్నారు. రోడ్లపై కేక్ లు కట్ చేయడం, తాగి రోడ్లపై తిరగడం చేయొద్దన్నారు. ప్రజలందరు ఇంటి లోనే వేడుకలు జరుపుకోవాలన్నారు. సైలెన్సర్ లు తీసి బైక్ లు నడిపితే చర్యలు తప్పవనీ హెచ్చరించారు.

హక్కులను కాలరాస్తోన్న వైసీపీ ప్రభుత్వం

–మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

చిత్తూరు డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైసీపీ ప్రభుత్వం హక్కులను కాలరాస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం నాడు కుప్పం టౌన్‌లో చంద్రబాబు నాయుడు రోడ్ షో నిర్వహించారు. రోడ్డు పొడవునా చంద్రబాబుకు పార్టీ శ్రేణులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారలతో స్వాగతాలు పలికారు.

రోడ్ షో అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటీన్‌కు చేరుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం చంద్రబాబు చేశారు. అంగన్వాడీ శిబిరానికి వెళ్లి అంగన్వాడీల ఆందోళనకు చంద్రబాబు మద్దతు పలికారు. కుప్పంలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లి చంద్రబాబు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

నాసిరకం మందుల అమ్మకాలు..నలుగురి అరెస్ట్.. రూ.26 లక్షల మందులు సీజ్

హైదరాబాద్, డిసెంబర్ 30:నకిలీ మందులను అమ్ముతున్న ముఠాగుట్టును రట్టు అధికారులు చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్, ఉప్పల్ ఏరియాలలో దాడులు చేశారు. నిందితుల ఇళ్లు, గోడౌన్ లలో తనిఖీలు చేసి లక్షల విలువైన మందులను సీజ్ చేశారు. ఈ దందా నిర్వహిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మీడియాకు వివరించారు.

నిందితులు ఉత్తరాఖండ్ నుంచి నకిలీ మందులను నగరానికి తెప్పిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ గ్యాంగ్ కార్యకలాపాలకు సంబంధించి పక్కా సమాచారం అందడంతో రెయిడ్స్ నిర్వహించామని వివరించారు. దీంతో రూ.26 లక్షల విలువైన మందులు దొరికాయని తెలిపారు. నగరంలోని దిల్ సుఖ్ నగర్ కు చెందిన పువ్వాడ లక్ష్మణ్, సైదాబాద్ కు చెందిన పోకల రమేశ్, గర్లపల్లి పూర్ణచందర్ లు మెడికల్ ఏజెన్సీ నడుపుతున్నారు. శివగంగా థియేటర్ దగ్గర్లో పువ్వాడ లక్ష్మణ్ కు గోడౌన్ ఉంది. ఈ ముగ్గురూ కలిసి నగరంలోని వివిధ మెడికల్ షాపులకు మందులు సప్లై చేస్తున్నారు.

ఉత్తరాఖండ్ కాశీపూర్ నుంచి నకిలీ మందులను కొరియర్ లో తెప్పించి, వాటికి సన్ ఫార్మా, గ్లిన్ మార్క్, అరిస్టో ఫార్మా, టొరెంటో ఫార్మా.. తదితర ప్రముఖ బాండ్ల లేబుళ్లను అతికిస్తున్నారు. ఆపై వాటిని మందుల దుకాణాలకు చేరుస్తున్నారు. ఈ నకిలీ మందుల వ్యవహారంపై హనుమకొండ డ్రగ్ ఇన్ స్పెక్టర్ కు సమాచారం అందగా.. ఆయన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కు తెలియజేశారు. దీంతో అసిస్టెంట్ డైరెక్టర్ అంజుమ్ అబిదా ఆధ్వర్యంలో సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరియర్ కంపెనీలో తనిఖీ చేసి మందుల పార్సిల్స్ ను గుర్తించారు. వాటిపై ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా దిల్ సుఖ్ నగర్, ఉప్పల్ లోని నిందితుల ఇళ్లు, గోడౌన్లలో తనిఖీలు చేసి 26 లక్షల విలువైన నకిలీ ట్యాబ్లెట్స్‌ను సీజ్ చేశారు. ఈ దందా నడిపిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వారణాసి జిల్లా పురాణ రాంనగర్ గ్రామంలో డాక్టర్ జితేంద్ర సింగ్ గ్రామీణ మధుమేహం నివారణ & నియంత్రణ ప్రచారం



న్యూఢిల్లీ, డిసెంబర్ 30:టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ వ్యాప్తి భారతదేశంలో అంటువ్యాధి నిష్పత్తిలో పెరుగుతోందని వైద్యశాస్త్ర ప్రొఫెసర్ మరియు ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ కూడా అయిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఇంతకుముందు ఈ వ్యాధి సంపన్నులకు మరియు నగరాల్లో మాత్రమే ఉండేదని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో దీని వ్యాప్తి ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు.

కేంద్ర రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ; రీసెర్చ్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఆధ్వర్యంలో గ్రామ దత్తత కార్యక్రమాన్ని వారణాసి జిల్లా పురాణ రాంనగర్‌లో గ్రామీణ మధుమేహ నివారణ ఉ నియంత్రణ ప్రచారాన్ని ప్రారంభించిన అనంతరం పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అంతరిక్షం మరియు అణుశక్తి ఓనీూ ప్రసంగించారు. భారతదేశం (ఖీూఆఎ) – ఉత్తర ప్రదేశ్ చాప్టర్.

గ్రామాల్లో మధుమేహం వేగంగా వ్యాప్తి చెందడం ఆందోళన కలిగించే అంశమని డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నివారణకు పెద్దఎత్తున ప్రచారం ప్రారంభించామని చెప్పారు.

"పురాతనమైన మరియు పవిత్రమైన వారణాసి యొక్క పవిత్రమైన నగరం నుండి ప్రారంభించడం చాలా సముచితమైనది" అని అతను చెప్పాడు.

నిశ్చల జీవనశైలి మరియు నగరాల్లో ఎక్కువగా ఉన్న దృగ్విషయం కారణంగా ధనవంతులు మరియు ఉన్నత వర్గాలను ఎక్కువగా బాధిస్తున్న ఈ వ్యాధి ఇప్పటివరకు గుర్తించబడింది, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గ్రామీణ భారతదేశంలో దాని పెరుగుదలకు సంభావ్య కారణాలు పెరగడం వంటి సాధారణ ఆహారపు అలవాట్ల ఫలితంగా ఉన్నాయి. ఫాస్ట్ ఫుడ్స్ పట్ల మక్కువ, వ్యవసాయంలో మరింత ఆటోమేషన్ మరియు ఫలితంగా శారీరక శ్రమ లేకపోవడం.

గ్రామీణ భారతదేశంలో మధుమేహం నివారణ మరియు నిర్వహణ కోసం ఈ చొరవ తీసుకున్నందుకు RSSDIయొక్క ప్రయత్నాలను ప్రశంసిస్తూ, యుపి దాని జనాభాలో 18% ప్రీ-డయాబెటిస్ దశలో ఉందని ICMR-INDIAB అధ్యయనాన్ని ఉటంకిస్తూ ప్రయత్నాలను ప్రశంసించారు.

మధుమేహం అంచున ఉన్న ఇంత పెద్ద జనాభా, పెద్ద నగరాల పరిసరాల్లోని గ్రామాలలో నివారణకు కృషి చేయడం మరియు పట్టణీకరణకు వేగంగా పురోగమిస్తేనే నివారించవచ్చు. ఈ ప్రయత్నానికి రాంనగర్‌ను ఎంచుకోవాలనే ఆలోచన సముచితంగా కనిపిస్తోంది" అని అన్నారు.

2019లో బారాబంకిలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకోవడం ద్వారా ప్రజల జీవితాలు మెరుగ్గా మరియు మధుమేహం నియంత్రణ మెరుగుపడటం ద్వారా ఖీూఆఎ జఖ చాప్టర్ చేసిన ప్రయత్నాలను డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు.

"ఇది అదే దిశలో ప్రయత్నాలను కొనసాగించడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తుంది, వాస్తవానికి మరింత ఇంటెన్సివ్ పద్ధతిలో," అని అతను చెప్పాడు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా, భారతదేశం టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్‌లో పెరుగుదలను చూసింది, ఇది ఇప్పుడు పాన్-ఇండియన్ నిష్పత్తులను పొందింది. రెండు దశాబ్దాల క్రితం వరకు దక్షిణ భారతదేశంలో ఎక్కువగా ఉన్న టైప్ 2 డయాబెటిస్ నేడు ఉత్తర భారతదేశంలో సమానంగా ప్రబలిందని, అదే సమయంలో, ఇది మెట్రోలు, నగరాలు మరియు పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ లోతట్టు ప్రాంతాలకు కూడా మారిందని ఆయన అన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గైడ్‌లైన్స్‌ను ఉటంకిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలలో దేశంలో మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య 150 శాతం పెరిగింది. టైప్ 2 డయాబెటిస్ నిర్ధారణ వయస్సు క్రమంగా తగ్గడం ప్రధాన ఆందోళన అని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో 25-34 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిలో వ్యాధి ప్రాబల్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అన్నారు.

జాతీయ స్థాయిలో ఉచిత బ్లడ్ షుగర్ టెస్టింగ్ క్యాంపెయిన్, జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, ఆయుష్మాన్ భారత్, వెల్నెస్ క్లినిక్‌లు, అన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కిడ్నీ డయాలసిస్ సౌకర్యం వంటి ఈ సవాలును ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ స్థాయిల్లో పని చేస్తోందని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. , యోగా ప్రమోషన్ మొదలైనవి. అయితే, అదే సమయంలో, ప్రభుత్వేతర సంస్థలు మరియు సాధారణంగా పౌర సమాజం కూడా పిలుపునివ్వాలని ఆయన అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, టైప్ 2 డయాబెటిస్‌ను నిర్వహించడంలో జీవనశైలి నిర్వహణ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు గ్లైసెమియాపై ఆహారం మరియు శారీరక శ్రమ ప్రభావాన్ని అర్థం చేసుకోవడం వ్యాధి యొక్క సరైన నిర్వహణకు చాలా అవసరం.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఇది కూడా ముఖ్యమైనది, ఎందుకంటే భారతీయ సమలక్షణం పాశ్చాత్యుల నుండి భిన్నంగా ఉంటుంది మరియు జన్యుపరమైన ప్రాధాన్యత కూడా చాలా భిన్నంగా ఉంటుంది. ఫలితంగా, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ మరియు ఇతర సంబంధిత జీవక్రియ రుగ్మతల యొక్క పాథోజెనిసిస్ మరియు పురోగతి పాశ్చాత్య జనాభాలో వలె లేదు.

పరిశోధనా సాక్ష్యాలను ఉటంకిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, అనేక తరాలుగా యూరోపియన్ దేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన డయాస్పోరా ఇప్పటికీ భారతదేశంలో మరియు పర్యావరణంలో నివసించనప్పటికీ, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్‌ను అభివృద్ధి చేయడానికి అధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నారని ఇప్పుడు నిస్సందేహంగా నిరూపించబడింది. వారు జీవించే పరిస్థితులు వేరు.భారతీయులలో ప్రబలంగా ఉన్న కొన్ని ముఖ్యమైన ప్రమాద కారకాల గురించి ప్రస్తావిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ మా సెంట్రల్ ఒబేసిటీ ప్రొఫైల్ కూడా ఇతరులకు భిన్నంగా ఉందని అన్నారు. ఉదాహరణకు, భారతదేశంలో, సెంట్రల్ ఊబకాయం యొక్క ప్రాబల్యం ఎక్కువగా ఉంది మరియు మగ మరియు ఆడ ఇద్దరిలో దాదాపు సమానంగా ఉంటుంది, అయితే పాశ్చాత్య జనాభాలో, వ్యక్తి స్పష్టంగా ఊబకాయంతో కనిపిస్తాడు కానీ సాధారణ విసెరల్ కొవ్వును కలిగి ఉంటాడని అతను చెప్పాడు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా మన కాలంలోని కిల్లర్ నంబర్ వన్ డిసీజ్" నిర్ధారణ మరియు చికిత్సలో కొత్త పురోగతులు నివేదించబడుతున్నాయని గమనించడం హృదయపూర్వకంగా ఉంది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రపంచంలోనే డయాబెటిస్ పరిశోధనలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.

"భారతదేశంలో వివిధ దశలలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగుల యొక్క భారీ వనరులు ఉన్నాయి మరియు అదే సమయంలో మా పరిశోధకులకు కాలిబర్, సామర్థ్యం మరియు చతురత కొరత లేదు. అందువల్ల భారతీయ రోగులకు భారతీయ చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడం, భారతీయ సమస్యలకు భారతీయ పరిష్కారాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉండాలి కాబట్టి వీలైనంత ఎక్కువ భారతీయ డేటాను రూపొందించడానికి ఇది సరైన సమయం, "అని ఆయన అన్నారు.

స్వదేశీ వైద్య పరిశోధనలకు ప్రధాని మోదీ మద్దతును ప్రస్తావిస్తూ, కోవిడ్‌కు ముందు కాలంలో కూడా, డయాబెటీస్-మెల్లిటస్ వంటి నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల చికిత్సలో డోస్ ఎంత మోతాదులో ఉంటుందో సాక్ష్యాధారాలతో నిరూపించబడిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. నేచురోపతిలో అందుబాటులో ఉన్న కొన్ని యోగా ఆసనం మరియు జీవనశైలి మార్పుల యొక్క అనుబంధ అభ్యాసంతో ఇన్సులిన్ లేదా నోటి ద్వారా తీసుకునే యాంటీ-డయాబెటిక్ ఔషధాలను తగ్గించవచ్చు.

"వివిధ శాస్త్రాలు మరియు వైద్య విభాగాలను ఏకీకృతం చేయడం ద్వారా, అల్లోపతిని మించి, ఆయుష్, యోగా మొదలైన ఓరియంటల్ ప్రత్యామ్నాయాలను ఏకీకృతం చేయడం ద్వారా మాత్రమే నూతన భారతదేశం ఆరోగ్య సంరక్షణలో ఆత్మనిర్భర్ అవుతుంది" అని ఆయన అన్నారు.

మధుమేహం, స్థూలకాయం మరియు ఇతర రుగ్మతలలో సాంప్రదాయ మిల్లెట్ ఆహారం ప్రయోజనకరంగా ఉంటుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. మినుములో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన తర్వాత, ఇప్పుడు మిల్లెట్స్ కోసం అలా చేయాల్సిన సమయం ఆసన్నమైంది. తెలిసిన 12 రకాల మిల్లెట్‌లలో 10 భారతదేశంలో పండించబడుతున్నాయని, ఇందులో సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి, జీర్ణం కావడానికి నెమ్మదిగా ఉంటాయి మరియు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలకు ప్రయోజనకరంగా ఉంటుంది.

40 ఏళ్లలోపు 70% జనాభా ఉన్న దేశం, నేటి యువత విక్షిత్‌లో ప్రధాన పౌరులు కాబోతున్నందున మధుమేహాన్ని నివారించడం ఆరోగ్య సంరక్షణ పట్ల మన కర్తవ్యం మాత్రమే కాదు, దేశ నిర్మాణం పట్ల మన కర్తవ్యం కూడా అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారత్ ఏ 2047.

"మా జనాభాలో ఎక్కువ భాగం ఇప్పటికీ గ్రామాల్లోనే నివసిస్తున్నారు, ఇందులో ఎక్కువ మంది రైతులు మరియు రైతు సంఘాలు ఉన్నాయి. టైప్ 2 డయాబెటిస్ మరియు ఇతర సంబంధిత రుగ్మతల ఫలితంగా సంభవించే అసమర్థత సమస్యలలో వారి శక్తిని వృధా చేయనివ్వలేము, "అని అతను చెప్పాడు.

వైఎస్ షర్మిలతోనే తన రాజకీయ ప్రయాణం

–తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి

మంగళగిరి డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎమ్మెల్యే పదవితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆలియాస్ ఆర్కే తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. వైఎస్ షర్మిలతోనే తన రాజకీయ ప్రయాణం ఉంటుందని వెల్లడించారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటనే ఉంటానని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి సిద్ధాంతాలు ఉండాలని అన్నారు. రూ.1200 కోట్లతో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి.. రూ.120 కోట్లు మాత్రమే కేటాయించారని ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధికి తన సొంత డబ్బు ఖర్చు చేశానని తెలిపారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించానని తెలిపారు. లోకేశ్‌ను ఓడించినప్పటికీ తనకు సహకారం అందకపోతే ఏం చేయాలని ప్రశ్నించారు. తన రాజీనామాను ఆమోదించకపోవడం వాళ్ల ఇష్టం అని అన్నారు. తాను ఏ పార్టీలో చేరినా అదే రోజు తన నిర్ణయం చెబుతానని అన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీలోనే ఉంటానని గతంలో చెప్పిన నేను.. ఇప్పుడు పార్టీని వీడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఏపీ సీఎం జగనే సమాధానం చెప్పాలని అన్నారు. తమ పార్టీల్లోకి రావాలని చాలామంది ఆహ్వానించారని కానీ వెళ్లలేదని చెప్పారు. వైఎస్ కుటుంబంతోనే ఉన్నానని.. ఎప్పటికీ వాళ్లతోనే ఉంటానని వారి చెప్పానని తెలిపారు.

ఎమ్మెల్యే పదవితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆలియాస్ ఆర్కే తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. వైఎస్ షర్మిలతోనే తన రాజకీయ ప్రయాణం ఉంటుందని వెల్లడించారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటనే ఉంటానని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి సిద్ధాంతాలు ఉండాలని అన్నారు. రూ.1200 కోట్లతో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి.. రూ.120 కోట్లు మాత్రమే కేటాయించారని ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధికి తన సొంత డబ్బు ఖర్చు చేశానని తెలిపారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించానని తెలిపారు. లోకేశ్‌ను ఓడించినప్పటికీ తనకు సహకారం అందకపోతే ఏం చేయాలని ప్రశ్నించారు. తన రాజీనామాను ఆమోదించకపోవడం వాళ్ల ఇష్టం అని అన్నారు. తాను ఏ పార్టీలో చేరినా అదే రోజు తన నిర్ణయం చెబుతానని అన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీలోనే ఉంటానని గతంలో చెప్పిన నేను.. ఇప్పుడు పార్టీని వీడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఏపీ సీఎం జగనే సమాధానం చెప్పాలని అన్నారు. తమ పార్టీల్లోకి రావాలని చాలామంది ఆహ్వానించారని కానీ వెళ్లలేదని చెప్పారు. వైఎస్ కుటుంబంతోనే ఉన్నానని.. ఎప్పటికీ వాళ్లతోనే ఉంటానని వారి చెప్పానని తెలిపారు.

కొలికపూడి శ్రీనివాస్‌రావు ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ ?

అమరావతి/హైదరాబాద్ డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు డా. కొలికపూడి శ్రీనివాస్‌రావు ను అరెస్ట్ చేసేందుకు ఏపీ సీఐడీ ప్రత్యేక బృందం హైదరాబాద్‌కి చేరుకున్నది. 8 మంది సీఐడీ అధికారులు నల్లగండ్లలోని అపర్ణ సైబర్ లైఫ్ గేటెడ్ కమ్యూనిటీలో ఉండే కొలికపూడి శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్నది. కొలికపూడి హైదరాబాద్‌లో అందుబాటులో లేరని కొలికపూడి శ్రీనివాస్‌రావు సతీమణి చెప్పినా వినడం లేదు.కొలికపూడి భార్య అప్పటికే ఆఫీసుకు వెళ్లింది. అయితే ఆమెని తన ఇంటికి రావాలని.. కొలికపూడి సమాచారం చెప్పాలని ఏపీ సీఐడీ అధికారులు కొలికపూడి శ్రీనివాస్‌రావు సతీమణిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. తన ఇంట్లో పాప కేర్ టేకర్ మాత్రమే ఉన్నారని తాను చెప్పినా కూడా ఏపీ సీఐడీ అధికారులు వినడం లేదని కొలికపూడి శ్రీనివాస్‌రావు భార్య ఆందోళన వ్యక్తం చేసింది. కొలికపూడి శ్రీనివాస్‌రావు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎలాగైనా వెళ్లాలని సీఐడీ బృందం ప్రయత్నిస్తోంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాగా.. అపార్ట్‌మెంట్ ఫ్లోర్‌లోకి వచ్చి సీఐడీ బృందం కొలికపూడి శ్రీనివాస్‌రావు కోసం వేచి చూస్తోంది. ఈ రోజు ఎలాగైనా కొలికపూడి శ్రీనివాస్‌రావుని అరెస్ట్ చేయాలని ఐపీ సీఐడీ అధికారులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

కొలికపూడి ఏమన్నారంటే...

"ఆంధ్రప్రదేశ్ అనే సమాజానికి, పంటకు పట్టిన చీడ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఆయన తల నరికి ఎవరైనా తెస్తే నేను కోటి రూపాయలు ఇస్తా" అంటూ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు ఓ న్యూస్ చానల్ డిబేట్‌లో ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రాంగోపాల్ వర్మ ఆంధ్రప్రదేశ్ డీజీపీని రెండు రోజుల క్రితం కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. కాగా ఆర్జీవీ తెరకెక్కించిన 'వ్యూహం' చిత్రం విడుదల సమయంలో కొలికపూడి శ్రీనివాసరావు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రాజీమార్గమే రాజమార్గం.. జూనియర్ సివిల్ జడ్జి

కరీంనగర్, డిసెంబర్ 30: రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు సత్వర న్యాయం పొందవచ్చని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జీఎస్ఎల్. ప్రియాంక అన్నారు. ఇవాళ జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ? క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసలకు గురికాకుండా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసుల్లో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు, ఓపెన్ డ్రింక్ చేసిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.

ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 850 కేసులను పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూసారపు బాలకిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపీపీ శ్యాం ప్రసాద్, ఏజీపీ మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మికాంతరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మీరాజంలతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి రెవెన్యూ అధికారులు

సంగారెడ్డి, డిసెంబర్ 30: (నేటినిజం ప్రతినిధి):శుక్రవారం రోజున సంగారెడ్డి రూరల్ మండల పరిధిలో ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామ పరిధిలో అక్రమంగా రవాణా చేస్తున్న 120 టన్నుల అక్రమ ఇసుక రవాణాను స్వాధీనం చేసుకున్న సంగారెడ్డి మండల తహసీల్దార్ షేక్ యాస్మిన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ నాయక్ మరియు సంగారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ ఉన్నారు. ఈ క్రమంలో భాగంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా సరే అక్రమంగ ఇసుక రవాణాను చేస్తే ఎటువంటి వారైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలిపారు.

12 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతి..

అమరావత

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.

సంగారెడ్డి, డిసెంబర్ 30 (నేటి నిజం ప్రతినిధి) సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

శనివారం అమీన్పూర్ పట్టణంలో బంధం కొమ్ము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 7వ వార్డుకు సంబంధించి, మరియు తెల్లాపూర్ పురపాలిక లోని 5 వ వార్డు లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, వ్యక్తులు మారవచ్చు గాని, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతమైనదని,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమల్లోకి తెచ్చే బాధ్యత యంత్రాంగానిదని మంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి ప్రజలకు సంబంధించిన ఇబ్బందులు, ప్రత్యేకించి సంక్షేమానికి సంబంధించిన ఇబ్బందులను తొలగించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమన్నారు. మీ అవసరాలకు సంబంధించిన వివరాలు దరఖాస్తులో నింపి కౌంటర్లలో అధికారులకు ఇచ్చి, రసీదు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

గతంలో ఇందిరమ్మ పేరిట ఏ విధంగా సేవలందించామో, అదే సంక్షేమం ప్రజలకు అందిస్తామని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పెంపును ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. అర్హులకు ఆరు గ్యారెంటీల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వాటిని పరిశీలించి రాబోయే రోజుల్లో అర్హులకు న్యాయం చేకూరుస్తామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. పేదవారికి ఆరోగ్య భద్రత ఇవ్వడానికి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న వైద్య సేవలను ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిందని పేర్కొన్నారు.

దరఖాస్తులను జనవరి 06 వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకవేళ ఈరోజు దరఖాస్తు ఇవ్వలేని వారు మిగిలిన రోజులలో ఆయా వార్డు అధికారులకు అందజేయవచ్చని తెలిపారు. మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు.

అనంతరంమంత్రినేరుగా కౌంటర్లను సందర్శించి, మహిళల నుండి ధరఖాస్తులను స్వీకరించి రసీదు అందజేశారు.

సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. సభలలో ప్రత్యేకించి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు.

ఆయా సభలలో పాల్గొన్న మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సభలలో పలువురు మహిళలతో మంత్రిముచ్చటించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అమీన్పూర్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, పటాన్చెరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డి.ఎస్.పి, ఆయా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, ఆయా తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రగతికోసమే ప్రజాన్యాయ పీఠాలు..

నిజామాబాద్, డిసెంబర్ 30 :మానవ సమాజంలో మానవ సంబంధాలే ముఖ్య మని, కక్షలు, కార్పణ్యాలు విచ్ఛిన్నానికి దారి తీస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. పొరుల మధ్య పొరపచ్చాలు, పగలు, ప్రతీకారాలు ప్రమాదకర హేతువులని, హేతుబద్ధంగా జీవించడమే నేర్చుకోవాలని ఆమె కోరారు. జాతీయ లోక్ అదాలత్ ను జిల్లాకోర్టు ప్రాంగణం లోని న్యాయ సేవసదన్ లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషినల్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ జయరామ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ప్రజా సమూహాలు చట్టానికి లోబడి జీవించాలని చట్టం వ్యతిరేకమైన జీవనశైలి, చర్యలు చట్టవ్యతిరేకమైనవని ఆమె అన్నారు. వ్యక్తులతో వ్యవస్థ నిర్మాణం అయ్యిందని, ఆ వ్యవస్థ కొన్ని నియమాలతో పయనిస్తోందని తెలిపారు. వ్యవస్థ సాఫీగా నిర్వహించేందుకు చట్టాల అవసరం ఏర్పడిందని, చట్టాలను అనుకరించడమే చేయాలని కోరారు. పొరుల మధ్య దీర్ఘకాలిక శత్రుత్వాలు కొనసాగరాదనే లక్ష్యంతో లోక్ అదాలత్ లు నిర్వహిస్తూ.. అన్నిరకాల సివిల్ దవాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించడం జరుగుతున్నదని ఆమె వివరించారు.

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ? పదకొండేళ్ళుగా కొనసాగుతున్న ఒక సివిల్ వివాదాన్ని న్యాయసేవ సంస్థ సహకారంతో పరిష్కరించుకుని భీంగల్ భూనష్ట పరిహార బాధితులకు 3 కోట్ల 90 లక్షల బ్యాంకు చెక్ ను అందజేసి ముగింపు పలికినట్లు తెలిపారు. ట్రాఫిక్ చలాన్లు వాహన దారులచే వసూలు చేయించడంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉంటే నిజామాబాద్ జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఏ పరిష్కారమైనా అది జిల్లా అభివృద్ధికి చిహ్నమేనని అన్నారు. సామరస్యపూర్వక పరిష్కారమే అన్ని సమస్యలకు కారణభూతమని ఆయన పేర్కొన్నారు. మతపరమైన కేసులు తప్ప అన్ని రకాల రాజీపడదగిన క్రిమినల్ కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యే విధంగా పోలీసుశాఖ న్యాయసేవ సంస్థకు తన బాధ్యతగా సహకరిస్తున్నదని అడిషినల్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ జయరామ్ తెలిపారు.

3.కోట్ల 90 లక్షల చెక్ అందజేత..

ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ లోని భీంగల్ మండల కేంద్రంలో పేదలకు ఇళ్ళ స్థలాలు సేకరించడం మూలంగా భూ నిర్వాసితులైన వారికి 3 కోట్ల 90 లక్షల చెక్ ను జిల్లా జడ్జి సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్.డి.ఒ వినోద్ లతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అదనపు జిల్లాజడ్జి ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, బార్ అధ్యక్షుడు దేవదాసు, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులది కీలక పాత్ర

-విద్యతోనే మానవాళికి సంపూర్ణ వికాసం..

-శాస్త్రీయ ప్రణాళిక, పునశ్చరణతో పరీక్షల్లో అద్భుత విజయాలు -

-బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

-10వ తరగతి విద్యార్థులకై డా. పరికిపండ్ల అశోక్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్త , మూడు నెలల ప్రేరణ కార్యక్రమం.

హాసన్ పర్తి డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); విద్య మానవాళికి విజ్ఞానంతో బాటు సంపూర్ణ వికాసాన్ని ప్రసాదిస్తుందని, విద్యార్థులలో నిక్షిప్తమైన అసాధారణ ప్రతిభను వెలికి తీస్తున్న ''ప్రేరణ'' కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశమని దీనిని విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని శనివారం నాడు హసన్పర్తి మండలం లోని భీమారం లోని కస్తూర్బా విద్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు. విద్య ద్వారానే జీవితంలో ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునశ్చరణతో విద్యార్థులు పరీక్షల్లో నులువుగా విజయం సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ప్రేరణ వంటి కార్యక్రమాలను సద్వినియోగపరుచుకొని సమాజంలో అసమానతలు పారద్రోలే సామాజిక మార్పుకు విద్యార్థులు సాక్షీభూతం అవ్వాలని దాసు సురేష్ విద్యార్థులకు సూచించారు.బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేష్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా పరికిపండ్ల అశోక్ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం ఇటీవల విద్యాశాఖ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఆధర్యంలో ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినంద నియమన్నారు. సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలనితెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు జ్ఞాపకశక్తి మెలకువలు టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మురళీధర్ రావు,భూపాల్ పల్లి జిల్లా సైకాలజిస్ట సంఘం నాయకులు కుమారస్వామి లతో పాటు కస్తూర్బా విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ స్వప్న , ఉపాధ్యాయ బృందం రజిత,మమత,హెలెన్లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుంది : కవిత

హైదరాబాద్, డిసెంబర్ 30:ముఖ్యమంత్రి, మంత్రుల భద్రతను ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం చూస్తుందని, ముప్పును బట్టి భద్రతను కేటాయిస్తారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాన్వాయ్‌ని భద్రతకు అనుగుణంగా ఎలా, ఎక్కడ తీర్చిదిద్దాలన్నది పోలీసులు ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతారని, అవసరమైనప్పుడు తీసుకొచ్చి కాన్వాయ్‌ని వినియోగిస్తారన్నారు. భద్రత విషయంలో రాజకీయ నాయకుల పాత్ర ఉండదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో తనకు ఇంత భద్రత, అంత భద్రత ఉండాలని కేసీఆర్ కోరలేదని, పోలీసులే అవసరమైనంత భద్రత కల్పించారని ప్రస్తావించారు.

అయితే, దాన్ని పెద్ద అంశంగా చేసి వాహనాలను విజయవాడలో దాచిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం ఆయన గౌరవాన్నే తగ్గిస్తుందని అన్నారు. సీఎం వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. కాళేశ్వరం అంశంపై స్పందిస్తూ.. ఈ అంశంపై తమ పార్టీ వైఖరిని ఇప్పటికే వెల్లడించిందన్నారు. దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం దర్యాప్తు నివేదిక రాకముందే మంత్రులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. సింగరేణి ఎన్నికలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆ ఎన్నికల్లో పోటీ చేయొద్దని పార్టీ ఒక నిర్ణయం తీసుకుందన్నారు.

ఆ విషయాన్ని బాహాటంగానే ప్రకటించామని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేసింది కాబట్టి ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని తాము పిలుపునిచ్చామని చెప్పారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాన్ని కాకుండా సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీని కార్మికులు గెలిపించుకున్నారన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి టీబీజీకేఎస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీలో లేము కాబట్టే ఈ రకమైన ఫలితాలు వచ్చాయని, కానీ పోటీలో ఉండి ఓడిపోయినట్లు పలు పత్రికలు రాశాయని, పోటీ లేని వాళ్లం ఎలా ఓడిపోయారన్నది వాళ్లే ఆలోచించుకోవాలని సూచించారు.

అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం లింగగూడెం గ్రామపంచాయతీ బస్వాపురం గ్రామాలలో ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, స్థానిక ఎంపిటీసీ వింజం విజయ, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులున్నారు

షిరిడీ సాయి సన్నిధిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

హైదరాబాద్, డిసెంబర్ 30: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా షిరిడీ సాయిబాబాను దర్శించుకున్నారు. అనంతరం హోటల్ మేరీ గోల్డ్ ఎండీ నిలేష్ జె పి వారిని సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. అర్ధరాత్రి వరకు సేవల పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 30: నూతన సంవత్సర సందర్భంగా ప్రయాణీకులకు శుభాకాంక్షలు తెలిపింది హైదరాబాద్ మెట్రో. డిసెంబర్ 31 (ఆదివారం) అర్ధరాత్రి 12.15 గంటల వరకు మెట్రో రైలు సర్వీసులు నడపనున్నట్టు వెల్లడించింది. చివరి మెట్రో రైలు 12.15 గంటలకు బయలుదేరి ఒంటిగంటకు గమ్యస్థానాలకు చేరుతుందని మెట్రో ఎండీ శ్రీధర్ తెలిపారు.

స్టేషన్లలో భద్రతకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మెట్రో రైలు, స్టేషన్లలో సిబ్బంది, పోలీసుల నిఘా ఉంటుంది. ప్రయాణికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మెట్రో స్టేషన్లలోకి మద్యం తాగి వచ్చినా, అసభ్యంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేంద్రంలో రాబోయేది ఇండియా కూటమే.. చాడ వెంకట్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 30:కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం ప్రకాష్ అధ్యక్షతన స్థానిక జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ? దేశంలో రెండవ సారి వచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అదేరకంగా విభజన హామీలకు సంబంధించి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, భాజిపేట్ రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ జిల్లాకు ఒకటి ఏర్పాటు చేస్తానన్న ప్రభుత్వం హామీలు అమలుగానే మిగిలిపోయాయన్నారు. మళ్ళీ పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్న సమయంలో మతోన్మాదం పేరుతో రామ మందిరం పేరుతో దేశాన్ని హిందుత్వ దేశాంగా తన ఎజండాను ముందుకు తీసుకుపోయే కార్యక్రమానికి పూనుకుందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశంలో కాంగ్రెస్ పార్టీతో పాటు మిగతా పార్టీలు అన్నీ ఒక ఐక్య పార్టీగా ఇండియా కూటమిగా ఏర్పడి కేంద్రంలోనూ బీజేపీని మోడీ సర్కారుని ఓడించడమే లక్ష్యంగా పని చేయడానికి కమ్యూనిస్టు పార్టీతో పాటు వామపక్ష పార్టీలు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మొన్న జరిగినటువంటి సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు అందరూ కలిసి ఏఐటీయూసీని అధిక మెజారిటీ తో గెలిఎంచిన కార్మిక వర్గానికి సీపీఐ జేజేలు తెలిపారన్నారు. మొన్న ఎన్నికల్లో సీపీఐ మద్దతుతో గెలుపొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేయాలని చెప్పి, దానికి కమ్యూనిస్టు పార్టీ పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కడారి సునీల్, కోడెం స్వామి, చంద్రగిరి ఉదయ్, మాటేటి శంకర్, ఆరెపల్లి మానస్ కుమార్, రాజారత్నం, మల్లారెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ 14వ డివిజన్ గొల్లగూడెం పాఠశాలలో అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు. ప్రజలందరూ ఆగం కాకండి ఇది నిరంతర ప్రక్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని అని స్టేట్మెంట్ ఇచ్చారు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమతం రామకృష్ణ, పారుపల్లి చలపతి, ఎస్.కె బడే సాబ్, వడ్డం సత్యనారాయణ, మూడుముంతల గంగరాజు, వాసిరెడ్డి భరత్, అడపా కృష్ణయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను స్టేజీపై పిలవడం దురదృష్టకరం : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్

సిద్దిపేట, శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్ల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులను వేదికపైకి పిలవడం దురదృష్టకరమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ ఆరోపించారు. శనివారం సిద్దిపేట హరిత హోటల్లో నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమావేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని వేదికపైకి పిలవడాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మంత్రి కొండ సురేఖ, పల్లా రాజేశ్వర్ మధ్య వాగ్వాదం జరిగింది. అధికారుల తీరును నిరశిస్తూ సమావేశాన్ని ఎమ్మెల్యే బహిష్కరించారు. అనంతరం పల్లా మీడియాతో మాట్లాడారు.

సంప్రదాయాలకు , ఆచారాలకు వ్యతిరేకంగా మల్లన్న ఆలయం సన్నిధిలో నిర్వహించాల్సిన సమావేశం హోటళ్లలో పెట్టడం సరికాదని విమర్శించారు. శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో భక్తులను దోచుకోవడానికి కాంగ్రెస్ నాయకులను పిలుస్తున్నారని ఆరోపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను సమావేశం నుంచి వెళ్లిపొమ్మనడం విచారకరమని అన్నారు.

పల్లె ధవాఖానని సందర్శించిన కేంద్ర టీమ్ సభ్యులు

ఖమ్మం, డిసెంబర్ 30:(నేటి నిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దమునగాల పల్లె దవాఖానని సందర్శించిన కేంద్ర టీమ్ ఈ సందర్భంగా వచ్చిన అధికారులు దవాఖాన ను పరిశీలించి అన్ని సదుపాయాలు ఉన్నాయని తెలుసుకున్నారు.

ఈ సంధర్భంగా అధికారులు మాట్లాడుతూ... దవాఖానలో వసతులు బాగున్నాయి. డాక్టర్స్ ఆశా వర్కర్లు పనితీరు భేష్ అని సర్పంచ్ పరికపల్లి శ్రీనువాసుని అభినందిస్తూ దవాఖాన కోసం 3 లక్షల రూపాయల విలువ చేసే స్థలాన్ని ఇచ్చి తన సేవగుణం చాటుకున్నారనీ యువ సర్పంచ్ వుండటం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ మీలో ఒకరిగా వుంటు గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారని అభినందిచారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ ప్రజలకి వైద్యం అందుబాటులో వుండాలనే ఉద్దేశంతో దవాఖానను నిర్మించామని ప్రలందరికి మెరుగైన వైద్యం అందించాలని ఒక డాక్టర్ ఇద్దరు నర్సులను దవాఖానకు అందించాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరికపల్లి శ్రీనువాస్, డాక్టర్ రమేష్, డాక్టర్ తేజస్విని, ఏఎన్ఎంలు ప్రభమణి, వరలక్ష్మి, ఆశ వర్కర్లు నాగమణి, అలివేలు, జ్యోతి తదితరులున్నారు.

మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 30: మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను శనివారం కవిత దర్శించుకున్నారు. అమ్మవార్ల గద్దెల వద్ద బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, పూజారులు కవిత ఘనస్వాగతం పలికారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, బీఆర్ఎస్ నాయకురాలు బీ నాగజ్యోతి కలిసి గిరిజన దేవతలను దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమ్మవార్లను దర్శించుకోడం సంతోషంగా ఉందన్నారు. జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.. ఇది చేయగలిగిన అంశమేనని.. కష్టమైన అంశం కాదన్నారు.

లక్షలాది మంది భక్తులు జాతరకు వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారన్నారు. ఇది లక్షాలాది మంది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళగా చెప్పుకునే మేడారం జాతర తెలంగాణలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండడం అందరి అదృష్టమన్నారు.

అలాంటి జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలని ఎంతో కాలంగా తాము డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, ఎంపీలు, మంత్రులు అనేక సార్లు ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం జాతరను నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ ఏర్పడిన వెంటనే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రూ.100 కోట్ల మేర నిధులిచ్చి మొదటి జాతరకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు.

ఆ తర్వాత ప్రతీ జాతరకు రూ.75 కోట్లు ఖర్చు చేస్తూ మంచి ఏర్పాట్లు చేశామని వివరించారు. గత జాతరకు దాదాపు 3,800 బస్సులను నడిపేలా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అయితే, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం నేపథ్యంలో రద్దీ ఎక్కువగా ఉండి ఆయా రకాల గొడవలయ్యి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న సందర్భాన్ని చూస్తున్నామని, ఈ క్రమంలో జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా బస్సులు నడిపించాలన్నారు. జాతరకు బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వానికి సూచన చేశారు. కాగా, గిరిజన విశ్వవిద్యాలయానికి కూడా బీఆర్ఎస్ ప్రతిపాదించిన విధంగానే కేంద్ర ప్రభుత్వం సమ్మక్క - సారక్క పేరు పెట్టడం అందరూ సంతోషించతగ్గ విషయమన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయానికి బీఆర్ఎస్ హయాంలో భూమి ఇవ్వడమే కాకుండా రూ.15 కోట్ల మేర నిధులు కూడా ఇచ్చామని గుర్తు చేశారు. రూ.850 కోట్ల వ్యయంతో యూనివర్సిటీని నెలకొల్పడంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉందని చెప్పారు. బీఆర్ఎస్ కృషితో రామప్ప దేవాలయానికి యునెస్కో వారసత్వ సంపద హోదా లభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి మంచి ప్రదేశాలు ఉన్నప్పుడు మన ప్రాంతాన్ని చరిత్రలో మన జిల్లా, రాష్ట్రం పేర్లను గౌరవంగా చాటి చెప్పేందుకు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.

నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-కొడుముంజ సర్పంచ్ కదిరె రాజు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ కదిరె రాజు అన్నారు. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించేందు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, పాఠశాలను పరిశీలించారు. త్వరలో ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకి ఉపాధ్యాయులను నియమించాని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను, కోరగా, విద్యశాఖ అధికారులతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. వారివెంట జెండర్ అండ్ ఈ క్విట్ కోఆర్డినేటర్ పద్మజ, సీఆర్పి సంతోషి, తదితరులు ఉన్నారు.

నేటి రాజకీయాలు కులం, మతం అంటూ నడుస్తున్నాయి

-నటుడు శివాజీ ఆసక్తికర వాఖ్యలు

అమరావతి డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రాజకీయాలపై నటుడు శివాజీ ఆసక్తికర వాఖ్యలు చేశారు. శనివారం నాడు తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... "పదేళ్లు ప్రజల సమస్యలపై ఒంటరిగా పోరాడాను. నేను ఏ రాజకీయ పార్టీలోనూ లేను. నాకు ఓ కుటుంబం ఉంది.. ఎన్నాళ్లని ఒక్కడినే పోరాడగలను. ఇప్పుడు రాజకీయాలు కులం, మతం అంటూ నడుస్తున్నాయి..చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యామిలీకి తెలుగు రాష్ట్రాలల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. వారు కావాలనుకుంటే సీఎం కూడా అవ్వొచ్చు" అని నటుడు శివాజీ పేర్కొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

-డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ జిల్లా ఎస్పీ శనివారం రోజున ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో,గ్రామాల్లో పెట్రోలింగ్ ,డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుందని ,ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చని, కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదన్నారు. పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదమన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని ఆనరు. డీజేలు నిషేధించడం జరిగిందన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడింది బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టవరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు, సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుతూ, ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

కృష్ణవేణీ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్స్ ఒకరికి ఒకరు పంచుకుంటూ, కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రకాల గ్రీటింగ్స్ తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ, ప్రధానోపాధ్యాయులు. కళ్యాణ్ కుమార్, తల్లితండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం తల్లితండ్రులు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వరంగల్ ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు పాజిటివ్ !

హైదరాబాద్, డిసెంబర్ 30:రాష్ట్రంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. వరంగల్ ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు కరోనా సోకినట్టు నిర్ధారణ అయ్యింది. కాకతీయ మెడికల్ కాలేజీలోని వైరాలజీ ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా.. చిన్నారులకు కొవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. దీంతో ఎంజీఎంలోని పిల్లల వార్డులో 20 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు.

తాజాగా హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో ముగ్గురు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కరోనా మహమ్మారి మళ్లీ కలవరానికి గురి చేస్తోంది. అప్రమత్తంగా ఉంటేనే కరోనా వైరస్‌ను అరికట్టవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

చంద్రబాబు సీఎం కావాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు

అమరావతి, డిసెంబర్ 30 డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం కావాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా సీబీఎన్ ఫోరమ్ ప్రతినిధులు వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో సమస్యలపై అంశాల వారీగా వివరిస్తూ ప్రజలకు సీబీఎన్ ఫోరం టీం అవగాహన కల్పిస్తోంది. నంది గామలో ఈరోజు దళిత గళం పేరుతో జగన్ దళితులకు చేసిన అన్యాయాన్ని వివరించేలా సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీబీఎన్ ఫోరం అధ్యక్షురాలు సుమిత మాట్లాడుతూ.. "సీబీయన్ ఫోరం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, విదేశాల్లో కార్యక్రమాలు చేస్తున్నాం. 2020 విజన్ ద్వారా చంద్రబాబు ఉమ్మడి ఎ.పీలో ఐటీ విప్లవం తీసుకు వచ్చారు. ఆయన ముందు చూపు కారణంగానే లక్షలాది మంది తెలుగువాళు ఐటీ రంగంలో రాణిస్తున్నారు. దేశ, విదేశాల్లో మన తెలుగు వాళ్లకు కేరాఫ్ అడ్రస్ ఏర్పడింది. అటువంటి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయించి, జైల్లో పెట్టారు. వాస్తవాలను వివరించాలనే మేమంతా కలిసి సీబీయన్ ఫోరం ప్రారంభించాం. చంద్రబాబు వల్ల రాష్ట్రానికి, యువతకు జరిగిన మేలు గురించి వివరిస్తున్నాం. కులాలు, మతాలు, ప్రాంతాలు, అభివృద్ధి అంశాలలో చంద్రబాబు మార్కును మరోసారి గుర్తు చేస్తున్నాం. రాష్ట్రంలో మహిళా సమస్యలు, నిరుద్యోగం, దళితులకు జరిగిన అన్యాయం, ఇలా అంశాల వారీగా సభలు నిర్వహిస్తున్నాం. ఇందులో మేధావులు సైతం పాల్గొని తమ ఆలోచనలు, అభిప్రాయాలు పంచుకుంటున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు సేవలు ఎంతో అవసరం.. అందుకే మరోసారి సీఎం ను చేయాలని మా వంతు కృషి చేస్తున్నాం" అని సుమిత వెల్లడించారు .సీబీయన్ ఫోరం ప్రధాన కార్యదర్శి అమర్ మాట్లాడుతూ.. "సీబీయన్ ఫోరమ్‌లో అన్ని వర్గాల వారు ప్రతినిధులుగా ఉన్నారు.

కొంత మంది ఒక సామాజికవర్గం పేరు చెప్పి వారి తప్పులు బయటపడకుండా ఉండాలని కుట్రలు చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో ఏపీకి ఎంత మేలు జరిగిందో వివరిస్తున్నాం. ఆయన విజన్‌ను అర్థం చేసుకుంటే.. భవిష్యత్ తరాలకు ఎంతో మంచి జరుగుతుంది. 2020 విజన్ వల్లే మేమంతా మంచి స్థానాల్లో స్థిరపడ్డాం. 2047 విజన్ ద్వారా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు, యువత మమ్మలను చూసైనా వాస్తవాలు తెలుసుకోవాలి. ఈ ఐదేళ్లల్లో అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంత మేర వచ్చాయికేవలం సంక్షేమం పేరుతో డబ్బులు పంచితే కుటుంబాలు బాగుపడతాయా. యువత ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఎదిగే అవకాశాలు చూపించాలంటే మేము ప్రజలను ఆలోచించాలని కోరుతున్నాం. అంశాల వారీగా సభలు, ర్యాలీలు నిర్వహిస్తూ... ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నాం2024 లో చంద్రబాబు సీఎం కావడం ద్వారానే ఏపీ అభివృద్ధి సాధ్యం అనే వాస్తవాన్ని గుర్తించాలని కోరుతున్నాం" అని అమర్ పేర్కొన్నారు.

ఐదు విలీన గ్రామాలు గ్రామ పంచాయితీలు చేయాలని ప్రభుత్వానికి నివేదిక

-మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో తీర్మాణం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 30:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ లో విలీనమైన కొనయవల్లి, శాత్రాజ్ పల్లి, అయ్యోరుపల్లి, నాంపల్లి, తిప్పాపూర్ గ్రామలను, గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని కోరుతు గతంలో అయా కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధుతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ఇన్చార్జి కమిషనర్ కు వినత పత్రం అందజేశారు. వెంటనే మున్సిపల్ లో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని వారు డిమాండ్ చేశారు.

కాగా శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ 6వ కౌన్సిలర్ నీలం కల్యాణి- శేఖర్ మాట్లాడుతూ అడగగానే వెంటనే తీర్మానం చేసిన గౌరవ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి కి మరియు పట్టణ కౌన్సిలర్స్ కి విలీన గ్రామాల కౌన్సిలర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నీలం కల్యాణి - శేఖర్, నిమ్మశెట్టి విజయ్, వాంగల దివ్య- శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాది సందర్భంగా యాదాద్రిలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు

యాదగిరిగుట్ట, యాదాద్రి, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. రామకృష్ణారావు తెలిపారు. ప్రధానాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు.

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రసాద కౌంటర్లు లడ్డూలు, పులిహోర, అభిషేకం లడ్డూలను నిరంతరాయంగా విక్రయిస్తామని, ఇందు కోసం 50 వేల నుంచి 60 వేల వరకు లడ్డూలను తయారు చేయిస్తున్నామని తెలిపారు. ఆలయాల ప్రాంతాలు ఎప్పటికప్పుడూ పరిశుభ్రత, మంచినీటి , భక్తుల రద్దీకి అనుగుణంగా కొండపైకి టీఎస్ ఆర్టీసీ(ఖీఅ) ఉచిత బస్సులను నడిచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు . రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును సైతం పెంచుతున్నామని పేర్కొన్నారు.

ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యూజర్లకు అలర్ట్..

యూపీఐ యాప్‌లకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు జారీ

ప్రస్తుతం దేశంలో చాలా మంది ఆన్‌లైన్ లావాదేవీలను వాడుతున్నారు. ప్రతిరోజూ గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం లాంటి యూపీఐ యాప్‌ల ద్వారా నగదు లావాదేవీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ యాప్‌లకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31 నాటికి ఏడాదికి పైగా ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఐడీలను డీయాక్టివేట్ చేయాలని చెల్లింపు యాప్‌లను ఆదేశించింది. కొందరు కస్టమర్లు బ్యాంకు అకౌంట్లతో లింక్ అయి ఉన్న ఫోన్ నంబర్ల స్థానంలో కొత్త సిమ్‌లను తీసుకుంటున్నారని.. ఆ పాత నంబర్లను మూడు నెలల తర్వాత టెలికాం కంపెనీలు కొత్త వాళ్లకు కేటాయించినప్పుడు నగదు బదిలీ సమస్యలు వస్తున్నాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ గుర్తించింది. ఈ సమస్యను నివారించేందుకు వీలుగా చెల్లింపు యాప్‌లు ఇన్‌యాక్టివ్ యూపీఐ ఐడీలను తొలగిస్తే అక్రమ నగదు బదిలీలు నిరోధించడం తేలిక అవుతుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ అభిప్రాయపడింది.కాగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పేమెంట్స్ ఇండియాలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా పాపులారిటీ సాధిస్తున్నాయి.ఆన్‌లైన్ పేమెంట్స్ చేయడానికి యూపీఐ చాలా ఈజీ మార్గంగా మారింది. యూపీఐతో బ్యాంక్ అకౌంట్‌ను ఫోన్ నంబర్ లేదా వర్చువల్ పేమెంట్ అడ్రస్ కి లింక్ చేసుకోవచ్చు. యూపీఐ ఉపయోగించి డబ్బు పంపడానికి, రిసీవ్ చేసుకోవడానికి గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి ప్రముఖ యాప్‌లను ఉపయోగించవచ్చు. రాను రాను జఖఎ పేమెంట్స్ చేసేవారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. నిత్యం కోట్లాది రూపాయలు ఈ పేమెంట్స్ ద్వారా ట్రాన్స్‌ఫర్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా ఎలాంటి లావాదేవీలు చేయని యూపీఐ ఐడీలను ఇనాక్టివ్ ఐడీలుగా పరిగణిస్తూ డిసెంబర్ 31లోపు డీయాక్టివేట్ చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ పేమెంట్ అప్లికేషన్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇన్‌యాక్టివ్ ఐడీలను పలు యాప్స్ తొలగించనున్నాయి.

రేవంత్ రెడ్డితో నందమూరి బాలకృష్ణ భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 30:హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమయంలో బసవతారకం ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు కూడా బాలకృష్ణతోనే ఉన్నారు. అనంతరం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై బాలకృష్ణ మాట్లాడారు. సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటులు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.

మరోవైపు, రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో పాటు మరికొందరు ప్రముఖులు కూడా హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రేవంత్ రెడ్డిని కలిశారు. పలు అంశాలపై రేవంత్ రెడ్డితో వారు మాట్లాడారు.

ఆరు గ్యారంటీలలో యువతకు మొండి చేయి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల , హైదరాబాద్, డిసెంబర్ 30 కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలంలో జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ తో కలిసి శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నుంచి ప్రభుత్వం తప్పుకుంటుందని విమర్శించారు.

ఆరు గ్యారంటీలలో యువతకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకారం యువ వికాసం పథకాన్ని ప్రజాపాలన లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దరఖాస్తులు లేకుండా సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలని సూచించారు.

ప్రోటోకాల్ విషయంలో కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించడం శోచనీయమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క పథకానికి కూడా కేంద్రం సహాయ, సహకారాలు అందించ లేదని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందు వరునలో నిలిచిందని వెల్లడించారు.

విశాలాక్షి సాహిత్య మాస పత్రిక

శ్రీమతి ఆళ్ళ వీరరాఘవమ్మ గారి సౌజన్యంతో

కీ॥శే॥ శ్రీ ఆళ్ళ దశరథరామిరెడ్డి స్మారక కథల పోటీ

అంశం

సముద్రం

కీ.శే. ఆళ్ళ దశరథరామిరెడ్డి స్మారకార్థం శ్రీమతి ఆళ్ళ వీరరాఘవమ్మ గారి ఆర్థిక సహకారంతో విశాలాక్షి సాహిత్య పత్రిక నిర్వహిస్తున్న కథలపోటీకి వైవిధ్యమైన కథలను ఆహ్వానిస్తోంది!

ప్రథమ బహుమతి: రూ. 25 వేలు
ఒక్కో కథకు రూ. 5 వేల చొప్పున 5 కథలకు

ద్వితీయ బహుమతి: రూ. 15 వేలు
ఒక్కో కథకు రూ. 3 వేల చొప్పున 5 కథలకు

తృతీయ బహుమతి: రూ. 10 వేలు
ఒక్కో కథకు రూ. 2 వేల చొప్పున 5 కథలకు

సాధారణ ప్రచురణకు ఎన్నికైన ప్రతి కథకు: రూ. 1000.

ఈ కథలతో ప్రత్యేక కథా సంపుటి వెలువడుతుంది

మనకు సువిశాలమైన సముద్రతీరం ఉంది. సాగరమంటే మనసు నిండా ఆనందం. లోతుల్లోకి తరచి చూస్తే... కెరటాలు, కల్లోలాలు, తుపానులు, సునామీలు. ఆ సముద్రంతో ఎన్నో బతుకులు ముడిపడి ఉన్నాయి. జాలర్ల ఆకలిపోరాటాలు, జీవన్మరణ సమస్యలు; మరోవంక దళారులు, ఉప్పు కాలువలు, తీరం వెంటా సముద్రం లోపలా పెరిగిపోతున్న కాలుష్యం; సముద్రంలోకి చొచ్చుకొస్తున్న హేచరీలు, జట్టీల నిర్మాణాలు; ఇతర రాష్ట్రాల జాలర్ల చొరబాట్లు... ఒకటేమిటి అలలు అలలగా ఎన్నో అంశాలు. ఆ లోతుల్లోకి మీ మూడోకన్ను ఎక్కుపెట్టండి. అవిస్మృతంగా మిగిలిపోయే కథకు శ్రీకారం చుట్టండి.

నిబంధనలు :
* ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి.
*చేతిరాతలో పది పేజీలు, డి.టి.పిలో అయితే 7/8 పేజీలు.
* మెయిల్ / వాట్సప్ లకు అనుమతి లేదు.
*నేరుగా మా కార్యాలయానికి పోస్టు, కొరియర్ ద్వారా అందాలి.
*ఎంపిక కానివి తిరిగి పంపేందుకు' వీలు లేదు
*జెరాక్స్ ప్రతులు స్వీకరించబడవు

కథలు చేరవలసిన చివరి తేది 20-01-2024

రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785

ప్రతి శాఖనూ అప్పుల్లో ముంచిన గత ప్రభుత్వం

భద్రాచలం, డిసెంబర్ 30:గత ప్రభుత్వం ప్రతి శాఖనూ అప్పుల్లో ముంచిందని, విద్యుత్ కొనుగోలు కోసం భారీగా అప్పులు చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భద్రాచలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పస్తుతం విద్యుత్ కొనుగోలు కింద రూ.59,580 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యుత్ శాఖను పీకల్లోతు అప్పుల్లో ముంచి వెళ్లారని వ్యాఖ్యానించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, యాదాద్రి పవర్ స్టేషన్ పెడుతున్నామంటూ భారీగా అప్పులు చేశారన్నారు.

ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రమాదకరమైన, భయంకరమైన పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేసి కొంత మేర వాస్తవ విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నం చేశామన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రణాళికాబద్ధంగా, ముందు చూపుతో అడుగులు వేయాల్సి ఉందన్నారు. ఒక్క రోజు కూడా వృథా చేయకుండా ప్రతి శాఖలోని పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం రాజధాని హైదరాబాద్‌లోనే ఉండకుండా.. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల వద్దకు వెళ్లి పరిస్థితులను సమీక్షిస్తున్నామన్నారు. వీలైనంత మేరకు వాస్తవ పరిస్థితులను ప్రజల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

కొత్త శీర్షిక

ఈ వారం కొత్త కథ

త్వరలో 'నేటి నిజం' దిన పత్రికలో 'ఈ వారం కొత్త కథ' శీర్షికను ప్రారంభిస్తున్నాము.

ఈ శీర్షికకు రచయితల నుండి కథలను ఆహ్వానిస్తున్నాం.

కథలు చేతిరాతలో నాలుగు పావుతావు పేజీలు మించకూడదు.

డిటిపిలో అయితే రెండు పేజీలకు మించకూడదు.

ప్రియాంక ఫాంటులో డిటిపి చేయాలి. ఓపెన్ ఫైలుతో పాటు పిడిఎఫ్ ఫైలు కూడా పంపాలి.

ప్రచురించే ప్రతి కథకు విశాల సాహితి 300 రూపాయలు పారితోషికాన్ని బహుమతిగా అందజేస్తుంది.

ఈ శీర్షికను నిర్వహించేందుకు సుప్రసిద్ధ రచయిత బి. ఎస్.రాములు గారు అంగీకరించారు.

-బైన దేవదాసు:సంపాదకులు

'నేటినిజం' దినపత్రిక, మాతృశ్రీ నిలయం ఎస్.ఆర్.టి.169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020
email: netinizam2020@gmail.com

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.